తెలుగు జాతీయ దినపత్రిక

తెలంగాణ

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం

సంపుటి:02 సంచిక :221 హైదరాబాద్: సంపాదకులు : గున్నాల అనిల్ రెడ్డి 24 ఆదివారం నవంబర్ 2024 పేజీలు : 12 వెల:రూ.5/-

Published from : Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, and Bhadradri Kothagudem, , Vijayawada, Vishakapatnam, Kurnool, Anantapur



## రెండు రాష్ట్రాల్లోనూ అధికారం యధాతథం

### మహారాష్ట్రలో మహాయుతి కూటమిదే అధికారం

### జార్ఖండ్‌లో మళ్లీ సత్తా చాటిని హేమంత్ సోరెన్

### జార్ఖండ్‌లో ఎగ్జిట్ పోల్స్ అంచనాలు తారుమారు

**న్యూఢిల్లీ,నవంబర్23తెలుగు వెలుగు :**

మహారాష్ట్ర, ఝూర్ఖండ్ శాసనసభల ఎన్నికల ఫలితాలు శనివారం వెల్లడయ్యాయి. మహారాష్ట్రలో అధికార మహాయుతి కూటమి అఖండ విజయం సాధించింది. ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ కూటమి కనీస పోటీ ఇవ్వలేకపోయింది. అటు ఝూర్ఖండ్‌లో ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు భిన్నంగా జేఎంఎం కూటమి జోరు ప్రదర్శించింది. ఈ క్రమంలో ఈ రెండు పార్టీలు మరోమారు ప్రభుత్వాలను ఏర్పాటు చేయడం ఖాయమైంది. మహారాష్ట్రలోని నాగ్‌పూర్ సౌత్ వెస్ట్‌లో భాజపా అభ్యర్థి, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ ఆధిక్యంలో ఉన్నారు. బారామతిలో ఎన్సీపీ అభ్యర్థి అజిత్ పవార్ ముందంజలో కొనసాగుతున్నారు. వర్లీలో శివసేన (యూబీటీ) అభ్యర్థి ఆదిత్య ఠాక్రే ఆధిక్యంలో ఉన్నారు. కోప్రిలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందే ముందంజలో కొనసాగుతున్నారు.

వివరాలు 2లో

## వయనాడ్‌లో భారీ విజయం సాధించిన ప్రియాంక

### తొలిసారి లోక్‌సభలో అడుగుపెడుతున్న చెల్లి

### అన్న రాహుల్ మెజార్టీని దాటేసి రికార్డ్ మెజార్టీ

### రికార్డ్ మెజార్టీపై సిఎం రేవంత్ హర్షం



**వయనాడ్,నవంబర్23 తెలుగు వెలుగు :**

కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంకగాంధీ తొలి అడుగులోనే విజయఢంకా మోగించారు. వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నికలో భారీ విజయాన్ని దక్కించుకున్నారు. ఈ స్థానంలో తన సమీప అభ్యర్థిపై 3.94లక్షలకు పైగా ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. దీంతో అన్నా చెల్లెళ్లిద్దరూ లోక్‌సభ సభ్యులయ్యారు. తల్లి సోనియా ఇప్పటికే రాజ్యసభలో ఉన్నారు. ఈ ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఈ స్థానంలో తన సోదరుడు రాహుల్ గాంధీ సాధించిన 3.64లక్షల ఓట్ల మెజార్టీని ప్రియాంక దాటేశారు. వయనాడ్‌లో 2019 లోక్‌సభ ఎన్నికల్లో సీపీఐ నేత పీపీ సునీర్‌పై 4.3 లక్షల మెజార్టీతో రాహుల్ గాంధీ విజయం సాధించారు. ఇటీవల లోక్‌సభ ఎన్నికల్లో వయనాడ్ నుంచి పోటీ చేసిన రాహుల్ గాంధీ.. సీపీఐ నాయకురాలు అన్నీ రాజాపై 3.64 లక్షల ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. రాయ్‌బరేలీలోనూ విజయం సాధించడంతో ఆ తర్వాత ఈ స్థానాన్ని వదులుకున్నారు. దీంతో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్య మైంది. అనంతరం ప్రియాంక రంగంలోకి దిగారు. ఝూర్ఖండ్ తొలి విడత ఎన్నికలతో పాటుగా నవంబర్ 13న ఈ స్థానంలో పోలింగ్ జరిగింది. వయనాడ్ ఉప ఎన్నికల్లో యూడీఎఫ్ అభ్యర్థిగా పోటీ చేసిన ప్రియాంక గాంధీ రికార్డు మెజారిటీతో ప్రభంజనం సృష్టించారు. 2024 ఎన్నికల్లో రాహుల్ గాంధీ పేరిట నమోదైన మెజారిటీ రికార్డును ప్రియాంక బద్దలు కొట్టారు. శనివారం మధ్యాహ్నం వయనాడ్‌లో ప్రియాంక గాంధీ మెజారిటీ 3 లక్షల 77 వేల 517 ఓట్లు దాటింది.

వివరాలు 2లో

## మోడీ నాయకత్వానికి అండగా మహారాష్ట్ర

### ఎన్నికల ఫలితాలపై కిషన్ రెడ్డి

**హైదరాబాద్,నవంబర్23తెలుగు వెలుగు :**



ఏ ఎన్నిక జరిగినా బీజేపీదే విజయమని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. మోదీ నాయకత్వానికి అండగా నిలిచినందుకు మహారాష్ట్ర ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. మహావికాస్ అఘాడీ కూటమి విద్వేషాలు ప్రచారం చేశారని విమర్శించారు. ఎంవీఏ కూటమిని ప్రజలు నమ్మలేదన్నారు కిషన్ రెడ్డి. మహరాష్ట్ర ప్రజలు వారసత్వం చూడలేదన్నారు మహారాష్ట్రలో ఎన్డీయే కూటమికి ఓట్లు, సీట్లు భారీగా పెరిగాయన్నారు కిషన్ రెడ్డి. శరద్ పవార్ శకం ముగిసిందన్నారు. కాంగ్రెస్ కులం,మతం పేరుతో ప్రచారం చేసిందని.. మహారాష్ట్ర,

వివరాలు 2లో

## నా ప్రజలను ఇబ్బంది పెట్టను..

### అది ఫార్మాసిటీ కాదు ఇండస్ట్రియల్ పార్క్

### వామపక్ష నేతలతో సీఎం రేవంత్ రెడ్డి స్పష్టీకరణ

### మ్యూనిస్టు పార్టీల నేతలతో సచివాలయంలో భేటీ

**హైదరాబాద్,నవంబర్23తెలుగు వెలుగు :**




లెగచర్ల ఘటన నేపథ్యంలో కమ్యూనిస్టు పార్టీల నేతలు సీఎం రేవంత్ రెడ్డితో సచివాలయంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా లగచర్లలో తాము పర్యటించి పరిశీలించిన విషయాలను సీఎం దృష్టికి తీసుకునివెళ్లారు. అక్కడ రెండు పంటలు పండే భూములు ఉన్నాయని సీఎంకు చెప్పారు. రైతులను ఇబ్బంది పెట్టవద్దని అన్నారు.

వివరాలు 2లో

## తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌ను నమ్మలేదు

### మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికలపై హరీశ్ రావు

**హైదరాబాద్,నవంబర్23తెలుగు వెలుగు :**



మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికలపై ఎక్స్ వేదికగా హరీశ్ రావు తొలిసారి స్పందించారు. తెలంగాణ ప్రజలు ముంబయి, షోలాపూర్, పూణే, నాందేడ్ వంటి ప్రాంతాల్లో అత్యధికంగా నివసిస్తున్నారని, కాంగ్రెస్ మోసాలు విరివిగా మహారాష్ట్రలో ప్రచారం అయ్యాయని హరీశ్ రావు అన్నారు. ఆయా ప్రాంతాల్లో నివసిస్తున్న తెలంగాణ వాసులు కాంగ్రెస్ అబద్ధపు హామీలపై అక్కడ ప్రచారం చేశారని చెప్పారు. అందుకే కాంగ్రెస్ పార్టీ ఘోర ఓటమిని చవిచూసిందని హరీశ్ రావు చెప్పుకొచ్చారు.

వివరాలు 2లో

## మహారాష్ట్రలో మహాయుతి జోరు

### తదుపరి సిఎం ఫడ్నవీస్ అంటూ ప్రచారం

### నేడు ముంబైకి కేంద్ర పరిశీలకులు

**ముంబయి,నవంబర్23తెలుగు వెలుగు :**


మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో హాయుతి జోరు చూపిస్తోంది. 288 అసెంబ్లీ స్థానాల్లో 200కు పైగా సీట్లలో భాజపా కూటమి ఆధిక్యంలో ఉంది. ఈ తరుణంలో మహారాష్ట్ర తదుపరి సీఎంపై చర్చ మొదలైంది.

వివరాలు 2లో



## మహాయుతి కూటమి'కి నరేంద్ర మోదీ అభినందనలు

**న్యూఢిల్లీ,నవంబర్23తెలుగు వెలుగు :**



మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అఖండ విజయం సాధించిన 'మహాయుతి కూటమి'కి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అభినందనలు తెలిపారు. ఇది అభివృద్ధికి, సుపరిపాలనకు ప్రజలు అందించిన విజయమని అభివర్ణించారు. ఐక్యంగా మరిన్న విజయతీరాలను సాధించాలని అభిలషించారు. 'ఇది అభివృద్ధి విజయం.

వివరాలు 2లో

## అత్యంత ధనవంతుడిగా ఎలాన్ మస్క్

### 334.3 బిలియన్ డాలర్ల నికర సంపదతో రికార్డు

**న్యూఢిల్లీ,నవంబర్23తెలుగు వెలుగు :**

ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ సంపద పెరిగింది. 334.3 బిలియన్ డాలర్ల నికర సంపదతో అత్యంత ధనవంతుడిగా రికార్డులకెక్కారు. టెస్లా షేర్లు పెరుగుదల నేపథ్యంలో ఆయన ఆదాయం మరింత పెరిగింది. ఫోర్బ్స్ ప్రకారం.. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించిన విషయం తెలిసిందే. ఆయన విజయంతో మస్క్ షేర్లు పుంజుకున్నాయి. యూఎస్ ఎన్నికల తర్వాత టెస్లా షేర్లు ఏకంగా 40శాతం వరకు పెరిగాయి.

వివరాలు 2లో



## మెజార్టీ వర్గానికే సిఎం దక్కాలని లేదు

### భారీ ఆధిక్యంలో మహాయుతి కూటమి

### సిఎం ఏక్‌నాథ్ షిండే సంచలన వ్యాఖ్యలు

### అజిత్ పవార్ పేరుతోనూ పోస్టర్లు

**ముంబయి,నవంబర్23తెలుగు వెలుగు :**

మహారాష్ట్రలో బీజేపీ, శివసేన, ఎన్సీపీ కూటమి మహాయుతి కూటమి విజయ సంబరాల్లో ఉండగానే.. మహారాష్ట్ర సిట్టింగ్ సీఎం ఏక్ నాథ్ షిండే చేసిన వ్యాఖ్యలు కలకలం రేపుతున్నాయి. మహాయుతి కూటమి నుంచి ముఖ్యమంత్రి ఎవరు అనే విషయంపై అప్పుడే చర్చలు మొదలయ్యాయి.

వివరాలు 2లో



## రూ.18.27కోట్ల దీపావళి బోనస్

### సింగరేణి రిటైర్డ్ కార్మికులకు దీపావళి బోనస్

### ఈ నెల 27న ఖాతాల్లో జమ

### సింగరేణి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరామ్ వెల్లడి

**హైదరాబాద్,నవంబర్23తెలుగు వెలుగు :**

సింగరేణి రిటైర్డ్ కార్మికులకు సంబంధించిన దీపావళి బోనస్ రూ.18.27కోట్లు ఈ నెల 27న ఖాతాల్లో జమ చేస్తామని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరామ్ వెల్లడించారు.

వివరాలు 2లో



తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

# సంపాదకీయం

## మూడవ ప్రపంచ యుద్ధం మొదలైందా!

ఉక్రెయిన్ యుద్ధంలో రష్యా రెడ్ లైన్‌ని అమెరికా దాటింది. రష్యా భూభాగంలోకి దీర్ఘ శ్రేణి క్షిపణి ప్రయోగించేలా ఉక్రెయిన్‌కి గ్రీన్ సిగ్నల్ ఇచ్చి.. పంచాయితీని పరాకాష్టకు చేర్చింది. ఉక్రెయిన్ ఇప్పటికే ఈ తరహా క్షిపణులను రష్యా భూభాగంలోకి ప్రయోగిస్తోంది. దీనికి రష్యా స్పందన ఎలా ఉండబోతోందనేదే ఇప్పుడు ప్రశ్న. తాజా పరిణామాలతో సంక్షోభం మరింత ముదిరి యావత్ ప్రపంచాన్ని తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. అమెరికా.. దాని పశ్చిమ మిత్రులు తాను గీసిన గీత దాటితే అణ్వస్త్ర ప్రయోగానికి కూడా వెనకాడనని రష్యా అధినేత పుతిన్ హెచ్చరిస్తూ వస్తున్నారు. అయితే, పశ్చిమ దేశాలు ఈ హెచ్చరికలను పెడచెవిన పెడుతూ వచ్చాయి. శాంతి స్థాపనకు చిత్తశుద్ధితో ప్రయత్నించక పోగా ...ఉక్రెయిన్ కు విచ్చలవిడిగా మిలటరీ సాయం అందిస్తూ ఉక్రెయిన్ ప్రజలను మరింతగా నిప్పుల కొలిమిలోకి తోస్తున్నాయి. బైడెన్ సర్కారు తాజా నిర్ణయానికి స్పందనగా పుతిన్ అణ్వస్త్ర ప్రయోగానికి మార్గం సుగమం చేసేలా ఓ దస్త్రంపై సంతకం చేశారు. అణ్వాయుధాలు కలిగిన దేశం సాయంతో ఏ దేశమైనా తమపై దాడి చేస్తే.. దాన్ని సంయుక్త దాడిగానే పరిగణిస్తామని అందులో పేర్కొన్నారు. అదే సమయంలో కీవ్ దళాలు రష్యా ప్రధాన భూభాగంపై క్షిపణులతో దాడులు చేశాయి. దీనికి ప్రతీకారంగా మాస్కో దాడి చేయవచ్చనే భయంతో కీవ్‌లోని అమెరికా దౌత్య కార్యాలయాన్ని ఖాళీ చేసింది. ఈనేపథ్యంలోనే రష్యా గురువారం ఉక్రెయిన్‌పై సరికొత్త క్షిపణితో దాడి చేసింది. ఈ కొత్త బాలిస్టిక్ క్షిపణిని ఒరేష్నిక్ అని పిలుస్తున్నారు. ఇది హైపర్‌సోనిక్ మీడియం-రేంజ్ బాలిస్టిక్ మిసైల్. ధ్వని వేగం కంటే 10 రెట్లు ఎక్కువ వేగంతో ఇది ప్రయాణిస్తుంది..దీనిని అడ్డుకోవటం దాదాపు అసాధ్యం. దీని రేంజ్ 5,000 కి.మీ. ఇది యూరప్ తో పాటు అమెరికా పశ్చిమ తీరాన్ని తాకగలదు. యునైటెడ్ స్టేట్స్, బ్రిటన్ తమ క్షిపణులతో రష్యా ప్రధాన భూభాగంపై దాడి చేయడానికి ఉక్రెయిన్‌ను అనుమతించటం ద్వారా ఈ యుద్ధం ప్రపంచ సంక్షోభానికి దారితీస్తోందన్నారు పుతిన్. తాజా ఉద్రిక్తతల నేపథ్యంలో రష్యా పొరుగునున్న యూరప్ దేశాలు అప్రమత్తమయ్యాయి. చిన్న పిల్లల ఆహార పదార్థాలు, ఔషధాలు, తాగునీటిని నిల్వ చేసుకోవాలని కొన్ని నాటో దేశాలు తమ ప్రజలకు సూచించాయి. అయితే, అమెరికా కొత్త అధ్యక్షుడు కొలువుదీరటానికి కేవలం కొన్ని వారాల ముందు బైడెన్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అనుమానాలకు తావిస్తోంది. ట్రంప్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తరువాత ఉక్రెయిన్ పట్ల అమెరికా ప్రాధాన్యత తగ్గుతుంది. ఈలోగా, యుద్ధ తీవ్రతను మరింత పెంచి రష్యాపై ఒత్తిడి తేవాలనేది బైడెన్ ప్రభుత్వం ప్లాన్ లా అనిపిస్తోంది. అయితే ప్రస్తుత పరిణామాలు యుద్ధాన్ని ఎటువైపు తీసుకువెళతాయో ఎవరూ చెప్పలేరు. కొందరైతే, ఇప్పటికే మూడవ ప్రపంచ యుద్ధం ప్రారంభమైందని అంటున్నారు. ప్రపంచం వాస్తవానికి మూడవ ప్రపంచ యుద్ధంలోకి అడుగుపెట్టిందని ఉక్రెయిన్ మిలటరీ మాజీ చీఫ్, బ్రిటన్ రాయబారి వలేరీ జులుజ్నీ ప్రకటించారు. రష్యా ఉత్తర కొరియా దళాలను, ఇరాన్ ఆయుధాల వినియోగాన్ని జులుజ్ని ప్రత్యేకంగా ప్రస్తావించారాయన. ఉక్రెయిన్ యుద్ధం దాని ప్రాంతీయ సరిహద్దులను దాటిందని చెప్పారు. ఇక తన భద్రతకు నాటో నుంచి ముప్పు ఏర్పడినపుడు రష్యా అణ్వాయుధాను ఆశ్రయించటం అనివార్యం అవుతుంది. అమెరికా, పశ్చిమ దేశాలు పుతిన్ ను ఆ దిశగా నడిపిస్తున్నాయి. ఇప్పటికే రష్యా అణుదాడులకు సంసిద్ధమవుతోంది. అయితే ఇప్పటికిప్పుడు పుతిన్ అణు మీట నొక్కుతాడని అనుకోలేము. రాబోవు రోజులలో ఉక్రెయిన్ దాడుల తీవ్రత, జరిగే నష్టంపై రష్యా స్పందన ఆధారపడి ఉంటుంది. ఏదేమైనా... ఈ యుద్ధంలో ఉక్రెయిన్‌కు తీవ్ర నష్టం మాత్రం తప్పదు. అమెరికాతో శతృత్వం ప్రమాదకరం... కానీ అమెరికాతో స్నేహం ప్రాణాంతకం.. అని అమెరికా మాజీ విదేశాంగ మంత్రి హెన్రీ కిస్సింజర్ అన్న మాటలు ఈ సందర్భంగా గుర్తుకువస్తున్నాయి!!

# రెండు రాష్ట్రాల్లోనూ అధికారం యధాతథం

మొదటి పేజీ తరువాయి

ఇప్పటి వరకు వెలువడిన ఫలితాల సరళి ప్రకారం.. మహారాష్ట్రలో మహాయుతి కూటమి ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన సీట్లను దక్కించుకుని భారీ మెజార్టీ దిశగా సాగుతోంది. ప్రస్తుతం ఈ కూటమి 153 స్థానాల్లో గెలిచి, మరో 75 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది. అటు ప్రతిపక్ష మహావికాస్ అఘాడీ కూటమి 30 స్థానాల్లో విజయం సాధించి, 24 స్థానాల్లో ముందంజలో ఉంది. మహారాష్ట్రలో మొత్తం 288 శాసనసభ స్థానాలుండగా.. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు 145 ఎమ్మెల్యేలు అవసరం. ఝార్ఖండ్‌లో జేఎంఎం కూటమి 32 స్థానాల్లో విజయం సాధించి మరో 24 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది. అటు భాజపా నేతృత్వంలోని కూటమి 16 స్థానాల్లో గెలిచి, 8 స్థానాల్లో ముందంజలో ఉంది. ఈ రాష్ట్రంలో మొత్తం 81 అసెంబ్లీ స్థానాలుండగా.. మ్యాజిక్ ఫిగర్ 41.బర్‌హైత్‌లో ఝార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్ ఆధిక్యంలో కొనసాగుతున్నారు. గండేలో ఆయన భార్య కల్పనా సోరెన్ ముందంజలో ఉన్నారు. జార్ఖండ్ ఎన్నికల తుది ఫలితాలు రాత్రికి తర్వాత వెల్లడి కానున్నాయి. అయితే ఎన్నికల కమిషన్ ట్రెండ్స్ ప్రకారం జార్ఖండ్‌లో భారత కూటమి మెజారిటీ సాధిస్తుందని తెలుస్తోంది. ట్రెండ్స్ ప్రకారం జార్ఖండ్‌లో మరోసారి హేమంత్ సోరెన్ ప్రభుత్వం ఏర్పాటు కానుంది. తాజా సమాచారం ప్రకారం జార్ఖండ్‌లో ఇండియా అలయన్స్ 50 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. ఎన్డీయే 29 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. మిగిలిన 2 స్థానాల్లో ఇతరులు ఆధిక్యంలో ఉన్నారు. ఇప్పుడు పరిస్థితి చూస్తే ఈసారి కూడా జార్ఖండ్‌లో మరోసారి హేమంత్ సోరెన్ గెలిచే అవకాశాలు కనిపిస్తున్నాయి. జార్ఖండ్‌లోని 81 అసెంబ్లీ స్థానాలకు ఓట్ల లెక్కింపు జరుగుతోంది. తొలుత పోస్టల్ బ్యాలెట్‌ను లెక్కించి, కొంత సమయం తర్వాత ఈవీఎం యంత్రాల ఓట్ల లెక్కింపు పక్రియ చేపట్టారు. మొదటి పోకడలు ఇప్పుడే ఉద్భవించడం ప్రారంభించాయి. క్రమంగా ఫలితాలపై స్పష్టత వస్తుంది. జార్ఖండ్‌లో 13 నుంచి 27 రౌండ్ల వరకు ఓట్ల లెక్కింపు జరుగుతుంది. ఈసారి ఇద్దరు ముఖ్యమంత్రులు, మాజీ ఉపముఖ్యమంత్రులు ఎన్నికల పోరులో ఉన్నారు. ఒకవైపు భారత కూటమి, మరోవైపు ఎన్డీయే ఉంది. జార్ఖండ్‌లో 24 ఏళ్లుగా కొనసాగుతున్న సంప్రదాయానికి బ్రేక్‌పడింది. హేమంత్ సోరెన్ ట్రెండ్స్‌లో పునరాగమనం చేస్తున్నాడు. నిజానికి 24 ఏళ్ల జార్ఖండ్ చరిత్రలో ఏ పార్టీ కూడా వరుసగా రెండోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఎప్పుడూ జరగలేదు. అయితే ఈసారి మాత్రం ఆ ట్రెండ్ మారే విధంగా అనిపిస్తోంది. కాగా ఎన్డీయే తరపున బీజేపీ 81 స్థానాలకు గాను 68 స్థానాల్లో, ఏజేఎస్‌యూ 10 స్థానాల్లో తమ అభ్యర్థులను నిలబెట్టాయి. జేడీయూకు రెండు సీట్లు, చిరాగ్ పాశ్వాన్‌కు చెందిన ఎల్‌జేపీ-రామ్‌విలాస్‌కు ఒక సీటు ఇచ్చారు. 2019 ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగా పోటీ చేసి 79 మంది అభ్యర్థులను నిలబెట్టగా, ంఏ౯ూజ 53 మంది అభ్యర్థులను ప్రకటించింది.

## మోడీ నాయకత్వానికి అండగా మహారాష్ట్ర

మొదటి పేజీ తరువాయి

జార్కండ్ లో కలిపి కాంగ్రెస్ కు 30 సీట్లు కూడా రాలేదని ఎద్దేవా చేశారు కిషన్ రెడ్డి. కాంగ్రెస్ పై ఎంత వ్యతిరేకత ఉందో అర్థమవుతోందన్నారు.ఒఖ౯ూక్ష ఖీఇంఆ । మహారాష్ట్రలో సీఎం ఈవీఎం కుట్ర అంటూ కాంగ్రెస్ కూటమి నేతలు తప్పుడు వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు కిషన్ రెడ్డి. సంజయ్ రౌత్ వ్యాఖ్యలు సిగ్గుచేటన్నారు. ఓడిపోయినప్పుడు ఈవీఎంలపై ఆరోపణలు చేయడం కాంగ్రెస్ కు అలవాటుగా మారిందని విమర్శించారు. కర్ణాటక, జార్ఖండ్, తెలంగాణలో గెలిచినప్పుడు ఈవీఎంలపై ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు కిషన్ రెడ్డి. కాంగ్రెస్ మూడు రాష్ట్రాలకే పరిమితమైందన్నారు.

## నా ప్రజలను ఇబ్బంది పెట్టను..

మొదటి పేజీ తరువాయి

రైతుల తరపున వినతీపత్రాన్ని అందజేశారు. దీంతో సొంత నియోజకవర్గ ప్రజలను నేనే ఎందుకు ఇబ్బంది పెడతానని సీఎం వారితో చెప్పారు. కొడంగల్ ఓ ఏర్పాటు చేసేది ఫార్మాసిటీ కాదని, ఇండస్ట్రియల్ కారిడార్ అని వివరించారు. నియోజకవర్గంలోని యువత, మహిళలకు ఉపాధి కల్పించడమే తన ఉద్దేశమని తెలిపారు. కాలుష్య రహిత పరిశ్రమలే ఏర్పాటు చేస్తామని, భూసేకరణ పరిహారం పెంపును పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. లగచర్లలోని భూములనే తీసుకోవాలని లేదని ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని తెలిపారు. రైతుల బాధలు తనకు తెలుసని, తను కూడా రైతు కుటుంబం నుండే వచ్చానని అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా చాలా వెనకబడిందని యువతకు ఉపాధి లేక ఇబ్బంది పడుతున్నారని సీఎం కమ్యూనిస్టుల నేతలకు చెప్పారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకే పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. భూముల సేకరణలో మార్పులు చేస్తామని స్పష్టం చేశారు. వామపక్ష నేతలు ఇచ్చిన రిపోర్టును పరిశీలిస్తామని సీఎం తెలిపారు. మరోవైపు ప్రతిపక్షాలు ప్రభుత్వం కుట్ర చేస్తున్నాయని నేతల మధ్య చర్చ జరిగినట్టు తెలుస్తోంది.

## రూ.18.27కోట్ల దీపావళి బోనస్

మొదటి పేజీ తరువాయి

2023-24 ఆర్థిక సంవత్సరం, ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి అక్టోబర్ 24 మధ్య పని చేసి రిటైర్డ్ అయిన కార్మికులకు సంబంధించి పర్ఫార్మెన్స్ లింక్డ్ రివార్డు స్కీమ్ (దీపావళి బోనస్) సొమ్మును విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 27న ఆయా కార్మికుల ఖాతాల్లో దీపావళి బోనస్ జమవుతుందని సీఎండీ ఒక ప్రకటనలో వెల్లడించారు. దాదాపు 2,754 మంది కార్మికులకు దీపావళి బోనస్ కింద ఒక్కొక్కరికి గరిష్ఠంగా రూ.93,750 చొప్పున మొత్తంగా రూ.18.27కోట్లు విడుదల చేసినట్లు పేర్కొన్నారు. ఈ నెల 27న రిటైర్డ్ కార్మికుల ఖాతాల్లో జమ చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆర్థిక, సిబ్బంది వ్యవహారాల శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు.

## మహాయుతి కూటమి'కి నరేంద్ర మోదీ అభినందనలు

మొదటి పేజీ తరువాయి

సుపరిపాలన సాధించిన గెలుపు. సమష్టిగా ఉంటే మనం మరింత ఎత్తుకు ఎదుగుతాం. ఎన్డీయేకు ఇంత చారిత్రిక విజయం అందించిన మహారాష్ట్ర ప్రజలకు ముఖ్యంగా యువతకు, మహిళలకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు. మహారాష్ట్ర ప్రగతికి అహరహం పాటుపడతామని ప్రజలకు బీజేపీ కూటమి హామీ ఇస్తోంది. జై మహారాష్ట్ర' అని మోదీ ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు.

## మెజార్టీ వర్గానికే సీఎం దక్కాలని లేదు

మొదటి పేజీ తరువాయి

ఈ క్రమంలోనే షిండే చేసిన వ్యాఖ్యలు కూటమిలో కలకలం రేపుతున్నాయి. సీట్లు ఎక్కువ వస్తే సీఎం కావాలని లేదని షిండే చేసిన వ్యాఖ్యలు కూటమిలో కాక రేపుతున్నాయి. కూటమి విజయంలో షిండేదే కీలక పాత్ర అని షిండే శివసేన వర్గం బల్లగుద్ది మరీ చెబుతోంది. సీట్లకు, సీఎం పదవికీ సంబంధం లేదని, సీఎం పదవిపై మిగతా పార్టీలతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని ఎన్నికల ఫలితాల అనంతరం ఆయన చేసిన వ్యాఖ్యలతో కూటమిలో దుమారం రేగింది. మళ్లీ సీఎం షిండేనే అంటూ ఒకపక్క శివసేనలోని ఆయన వర్గం సంబరాల్లో మునిగిపోయింది. షిండే లేకపోతే బీజేపీకి గెలుపు లేదని శివసేనలోని షిండే వర్గం గట్టిగా వాదిస్తోంది. మహాయతి ఏర్పాటులో షిండేదే కీ రోల్ అని తేల్చి చెబుతున్న పరిస్థితి. సీఎం పదవిపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ఏక్ నాథ్ షిండే చేసిన వ్యాఖ్యలపై మరాఠా రాజకీయాల్లో ఆసక్తికర చర్చ జరుగుతోంది. కూటమిలోని అన్ని పార్టీలు తమ పార్టీ నేతే సీఎం అంటూ ఎవరికి వారే ధీమా వ్యక్తం చేస్తున్న పరిస్థితి ఉంది. కూటమిలోని శివసేన (షిండే) అధికార ప్రతినిధి సంజయ్ షిర్సత్ మాట్లాడుతూ.. ఏక్‌నాథ్‌షిండే సీఎం అనే నినాదంతోనే ఎన్నికలను ఎదుర్కొన్నట్టు చెప్పారు. షిండేను చూసే మహారాష్ట్ర ప్రజలు మహాయుతి కూటమికి ఓట్లేశారని అన్నారు. మహారాష్ట్రకు మళ్లీ షిండే సీఎం అవుతారని తాను విశ్వసిస్తున్నట్టు చెప్పారు. డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవీస్?సీఎం అవుతారని బీజేపీ నేత ప్రవీణ్? దారేకర్? అన్నారు.బీజేపీ నుంచి ఎవరైనా సీఎం పదవి చేపట్టాల్సి వస్తే అది దేవేంద్ర ఫడ్నవీసేనని స్పష్టం చేశారు. మరోవైపు ఎన్సీపీ చీఫ్ డిప్యూటీ సీఎం అజిత్ పవార్ పేరును ఆ పార్టీ నేత అమోల్ మిట్కారీ సీఎం రేసులోకి తీసుకొచ్చారు. ఈ ఎన్నికల్లో ఎన్సీపీ కింగ్ మేకర్ అవుతుందని చెప్పారు. కాగా, పుణెలో డిప్యూటీ సీఎం అజిత్ పవార్ నెక్ట్స్ మహారాష్ట్ర సీఎం అంటూ పోస్టర్లు కూడా వెలిశాయి. ఈ పోస్టర్లను ఎన్సీపీ నేత సంతోష్ నంగారే ఏర్పాటు చేయగా.. నిమిషాల్లోనే వైరల్‌గా మారాయి.

## వయనాడ్‌లో భారీ విజయం సాధించిన ప్రియాంక

మొదటి పేజీ తరువాయి

2024 సార్వత్రిక ఎన్నికల్లో రాహుల్ గాంధీకి వయనాడ్‌లో 3,64,422 ఓట్ల మెజారిటీ దక్కింది. ఈ రికార్డును బద్ధలు కొట్టి అన్న మెజారిటీ రికార్డును తిరగరాసిన చెల్లిగా ప్రియాంక గాంధీ నిలిచింది. అన్ని రౌండ్ల కౌంటింగ్ పూర్తయ్యే సమయానికి వయనాడ్‌లో ప్రియాంక గాంధీకి 4 లక్షల మెజారిటీ దక్కొచ్చనే అంచనాలున్నాయి. వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీకి ప్రజలు రికార్డు స్థాయిలో విజయాన్ని అందిస్తారని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈమేరకు శనివారం రేవంత్ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. వయనాడ్ ప్రజలు ఆమెకు రికార్డు స్థాయి విజయాన్ని అందిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఘన విజయంతో తొలిసారిగా ప్రియాంక గాంధీ పార్లమెంటులో అడుగుపెట్టబోతున్నారని హర్షాన్ని వ్యక్తం చేశారు.

## తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌ను నమ్మలేదు

మొదటి పేజీ తరువాయి

ఐదు గ్యారంటీల పేరిట కాంగ్రెస్ చేసిన గారడీని ఆ రాష్ట్ర ప్రజలు నమ్మలేదని ఆయన ఎద్దేవా చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ మోసాలను మహారాష్ట్ర ప్రజలు గుర్తించారని ఈ ఎన్నికల ద్వారా తేలిందని మాజీ మంత్రి అన్నారు. తెలంగాణలో మహాలక్ష్మి పథకం కింద మహిళలకు రూ.2,500 ఇస్తామని చెప్పి కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని హరీశ్ రావు అన్నారు. ఇక్కడ పథకాలు అమలు చేయకుండా మహారాష్ట్రలో రూ.3వేలు ఇస్తామనడాన్ని ఆ రాష్ట్ర ప్రజలు గమనించారని ఆయన చెప్పుకొచ్చారు. రైతు భరోసా ఎగ్గొట్టారని, ఆసరా ఫించన్లను సైతం పక్కన పెట్టేశారని ఆయన చెప్పారు. రైతు రుణమాఫీ ఏడాది గడుస్తున్నా పూర్తి చేయకపోవడం వంటి అంశాలను మహా ప్రజలు గమనించారని ఆయన తెలిపారు. ఈ అంశాలన్నీ మహారాష్ట్ర ఎన్నికల్లో కాంగ్రెస్‌పై తీవ్ర ప్రభావం చూపెట్టాయని హరీశ్ రావు అన్నారు. అలాగే జార్ఖండ్ ఎన్నికలపైనా మాజీ మంత్రి హరీశ్ రావు స్పందించారు. జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌పై బీజేపీ పార్టీ అక్రమ కేసులు పెట్టిందని, ఆయన్ని అరెస్టు చేసిందని హరీశ్ రావు మండిపడ్డారు. అలాగే హేమంత్ సోరెన్ పార్టీని సైతం చీల్చేందుకు కుట్రలు చేసిందని ధ్వజమెత్తారు. దీన్ని గమనించిన జార్ఖండ్ ప్రజలు ఎన్నికల్లో బీజేపీని ఓడించారని ఆయన చెప్పారు. బీజేపీ కక్షసాధింపు విధానాలని ప్రజలు హర్షించడం లేదని తేలిపోయిందని అన్నారు. విజయం సాధించిన హేమంత్ సోరెన్‌కు ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు హరీశ్ రావు చెప్పారు.

## మహారాష్ట్రలో మహాయుతి జోరు

మొదటి పేజీ తరువాయి

భాజపా నేత దేవేంద్ర ఫడణవీస్‌కే ముఖ్యమంత్రి పదవి దక్కే అవకాశాలు ఉన్నాయని ఊహాగానాలు వెలువడుతున్నాయి. ఫడణవీస్ మహారాష్ట్ర సీఎంగా బాధ్యతలు స్వీకరిస్తారని భాజపా నేత ప్రవీణ్ ధరేకర్ వెల్లడించారు. అలాగే ఆయనతో మహారాష్ట్ర భాజపా అధ్యక్షుడు చంద్రశేఖర్ బవాన్కులే భేటీ కానున్నారు. మరోవైపు కమలం పార్టీ అగ్రనాయకత్వం ఆదివారం ముంబయికి కేంద్ర పరిశీలకులను పంపనుందని తెలుస్తోంది. వారు కూటమి పార్టీలతో చర్చలు జరపనున్నారు. ఈనెల 26తో మహారాష్ట్ర అసెంబ్లీ గడువు ముగుస్తున్న నేపథ్యంలో గెలిచిన కూటమి 72 గంటల్లోగా ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయాల్సి ఉంది. ఇదిలాఉంటే.. నాగ్‌పూర్ సౌత్‌వెస్ట్ నియోజకవర్గం నుంచి వెలువడుతోన్న ఫలితాల్లో ఈ మాజీ ముఖ్యమంత్రి ఆధిక్యంలో కొనసాగుతున్నారు.మహాయుతిలోని భాజపా 149, శివసేన 81, ఎన్సీపీ 59 స్థానాల్లో పోటీ చేశాయి. విపక్ష ఎంవీఏలోని కాంగ్రెస్ 101, శివసేన (జటటరజీల) 95, ఎన్సీపీ (ఃూఖ) 86 సీట్లలో బరిలో దిగగా.. బీఎస్పీ 237 చోట్ల, ఎంఐఎం 17 స్థానాల్లో పోటీ చేశాయి. మహాయుతి తొలి విజయాన్ని దక్కించుకుంది. వడాలలో 59,764 ఓట్ల మెజార్టీతో భాజపా అభ్యర్థి కాళిదాస్ నీలకంఠ్ గెలుపొందారు.

## అత్యంత ధనవంతుడిగా ఎలాన్ మస్క్

మొదటి పేజీ తరువాయి

కంపెనీ స్టాక్స్ శుకవారం 3.8శాతం లాభంతో 352.56 డాలర్ల వద్ద ముగిసింది. గత మూడేళ్లలో ఇంత స్థాయికి పెరగడం ఇదే తొలిసారి. స్టాక్స్ పెరుగుదల నేపథ్యంలో మస్క్ సంపద 7 బిలియన్లు పెరుగుదల నమోదైంది. కొత్తగా అధ్యక్షుడిగా ఎన్నికైన డోనాల్డ్ ట్రంప్‌తో ఎలాన్ మస్క్‌కు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. ఈ క్రమంలో పెట్టుబడిదారుల్లో విశ్వాసాన్ని పెంచింది. అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్‌కు మద్దతుగా ఎలాన్ మస్క్ ప్రచారం నిర్వహించారు. ఆయనకు 100 మిలియన్ డాలర్స్‌ని విరాళంగా అందించారు. అధ్యక్షుడిగా ఎన్నికయ్యాక ట్రంప్.. మస్క్‌ని డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ (%ఖా+జు%) చీఫ్‌గా నియమించారు. భారతీయ వ్యాపారవేత్త వివేక్ రామస్వామితో కలిసి ఈ హోదాలో పని చేయనున్నారు. ప్రస్తుతం ఫోర్బ్స్ కుబేరుల జాబితాలో 235.3 బిలియన్లతో ఒరాకిల్ ఛైర్మన్ లారీ ఎల్లిసన్ రెండోస్థానంలో ఉన్నారు. ఎల్లిసన్ కంటే 80 బిలియన్ల సంపదతో కుబేరుల జాబితాలో మస్క్ నెంబర్ వన్‌గా నిలిచారు. మస్క్ సంపదలో ఎక్కువ సంపద టెస్లా నుంచే వస్తున్నది. అయితే, చారిత్రాత్మకంగా ఆదాయం పెరిగినా.. టెస్లా షేర్లు 2021 చివరి మాసం తర్వాత ఆల్‌టైమ్ హై నుంచి 14శాతం వరకు తగ్గాయి.

# రూ.23 కోట్ల కేంద్ర నిధులతో గంభీరావుపేటలో
# అభివృద్ధి పనులు ప్రారంభం

## తెలంగాణ సొమ్మును ఇతర రాష్ట్రాల్లో ఎన్నికలకు ఖర్చు చేస్తున్నారని మండిపాటు

**లింగన్నపేట నుండి కోరుట్లపేట వరకు నిర్మించిన రోడ్డును ప్రారంభించిన కేంద్ర మంత్రి బండి సంజయ్**

**గంభీరావు పేట నుండి మల్లారెడ్డిపేట వరకు రూ.8.30 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన బ్రిడ్జిని ప్రారంభం**

**కాంగ్రెస్ సైతం బీఆర్ఎస్ బాటలోనే నడుస్తోందన్న బండి సంజయ్**

**హామీల అమలులో మొండి చేయి చూపుతున్నారని ధ్వజం**

(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 23)

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఈరోజు సిరిసిల్ల జిల్లాలోని గంభీరావుపేట మండలంలో రూ.23 కోట్ల కేంద్ర నిధులతో అభివృద్ధి పనులను శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా లింగన్నపేట నుండి కోరుట్లపేట వరకు నిర్మించిన రోడ్డును బండి సంజయ్ ప్రారంభించారు. అట్లాగే గంభీరావుపేట నుండి మల్లారెడ్డిపేటకు వెళ్లే దారిలో రూ.8.30 కోట్ల కేంద్ర నిధులతో నూతనంగా నిర్మించిన బ్రిడ్జిని సైతం కేంద్ర మంత్రి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గంభీరావుపేట లోని ఎల్లమ్మ దేవాలయం వద్ద బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. ఏమన్నారంటే...గతంలో గంభీరావుపేట ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు లింగన్నపేట నుండి కోరుట్లపేట వరకు రూ.15 కోట్ల వ్యయంతో రోడ్డును నిర్మించాం. అట్లాగే గంభీరావు పేట నుండి మల్లారెడ్డిపేట వరకు రూ.8.30 కోట్ల వ్యయంతో నూతనంగా బ్రిడ్జిని నిర్మించాం. ఈరోజు వాటిని ప్రారంభించుకోవడం సంతోషంగా ఉంది.గతంలోనూ కేంద్ర ప్రభుత్వం సిరిసిల్ల నియోజకవర్గ అభివృద్ధికి ఎన్నో నిధులిచ్చింది. అయితే నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం తమ సొమ్ముగా ప్రచారం చేసుకున్నాయి. రాజకీయ వైషమ్యాలతో గత ప్రభుత్వం కుట్రలు చేసింది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బీఆర్ఎస్ తోవలో నడుస్తోంది. రాజకీయ వైషమ్యాలు సృష్టించి అభివృద్ధి



జరగకుండా చేస్తోంది. కేంద్రంతో వైరం పెట్టుకుంటోంది. పేరు ప్రఖ్యాతుల కోసం మొండి పట్టుకు పోయి షో పొలిటిక్స్ చేస్తోంది. ఇది మంచి పద్దతి కాదు. మితిమీరి విమర్శలు చేసి తెలంగాణ ప్రజలకు అన్యాయం చేయొద్దని కోరుతున్నా.తెలంగాణ సొమ్మును ఇతర రాష్ట్రాల ఎన్నికల కోసం ఖర్చు పెట్టడం ఏ మాత్రం మంచి పద్దతి కాదు. గతంలో కేసీఆర్ తెలంగాణ డబ్బును పంజాబ్, కర్నాటక రాష్ట్రాల్లో ఖర్చు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సైతం తెలంగాణ సొమ్మును మహారాష్ట్ర ఎన్నికల్లో ఖర్చు చేసింది. ఇక్కడ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మొండి చేయి చూపింది. మహారాష్ట్ర ప్రజలు వాస్తవాలు గమనించారు. కాంగ్రెస్ ను ఓడించి బీజేపీకి పట్టం కట్టారు. అక్కడ వార్ వన్ సైడ్ అయ్యింది. జార్ఖండ్ లో టఫ్ ఫైట్ నడుస్తోంది. ఇతర రాష్ట్రాల్లో జరిగిన ఉప ఎన్నికల్లోనూ బీజేపీ మెజారిటీ సీట్లు సాధించింది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు ఆమోదం తెలిపారు. ప్రతి ఒక్క పార్టీ రాజకీయ వైషమ్యాలను పక్కనపెట్టి తెలంగాణ అభివృద్ధికి సహకరించాలని కోరుతున్నా..

# గౌడ కార్తీక మాస వన భోజనాలకు రావాల్సిందిగా మంత్రి పొన్నంకు ఆహ్వానం

**- ఆహ్వాన పత్రికను అందిస్తున్న గోపా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ చిర్ర రాజు గౌడ్**

( తెలుగు వెలుగు ప్రతినిధి నవంబర్ 23 )

గోపా హన్మకొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ చిర్ర రాజు గౌడ్ నేతృత్వంలో ఖిలా వరంగల్ మధ్య కోటలో గల చిల్డ్రన్ పార్క్ లో ఆదివారం నిర్వహించే గౌడ కార్తిక మాస వనభోజనాలకు రావాల్సిందిగా బీసీ సంక్షేమ శాఖ మరియు రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ ను హైద్రాబాదులోని మంత్రి స్వగృహంలో కలిసి ఆహ్వాన పత్రాన్ని అందించారు. ఆహ్వాన పత్రికను అందించిన వారిలో గోపా హన్మకొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ చిర్ర రాజు గౌడ్ తో పాటు తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొనగాని యాదగిరి గౌడ్, తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు మండ వెంకన్న గౌడ్, గోపా నాయకులు హరీష్ గౌడ్, మణికంఠ గౌడ్,రమేష్ గౌడ్ తదితరులున్నారు.



# నీతివంతమైన పాలనకు పట్టం కట్టిన మహా ఓటర్

**సంగారెడ్డి బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి..**

తెలుగు వెలుగు ప్రతినిధి పటాన్చెరు 204 నవంబర్ 23

మహారాష్ట్ర తో పాటు దేశంలో జరిగిన వివిధ రాష్ట్రాల ఉప ఎన్నికలలో బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి అభ్యర్థులు అఖండ మెజార్టీతో గెలుపొందడం నరేంద్ర మోడీ అందిస్తున్న సుపరిపాలనకు ప్రత్యక్ష ఉదాహరణ..వారంటీ లేని గ్యారెంటీ లతో గారడి విద్య చేస్తున్న కాంగ్రెస్ పార్టీ గంగలో ముంచిన ఓటర్ మహాశయులు.. మోడీ నాయకత్వంలో ప్రపంచంలోనే శక్తివంతమైన భారతావని ఆవిష్కరిస్తుంది దేశ ప్రజలు విశ్వసిస్తున్నారు.. అని గోదావరి అంజి రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సి అంజి రెడ్డి మరియు పెద్దలు పెంటా రెడ్డి , దేవేందర్ రెడ్డి , జైపాల్ రెడ్డి , రాంబాబు , భూత అధ్యక్షులు ఎస్ రాజు , భారతీ నగర్ డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు గీత , బసమ్మ , బలరాం , లక్ష్మణ్ గౌడ్ గారు రాములు యాదవ్, రఘునాథ్ రెడ్డి , వీరా రెడ్డి , తదితరులు పాల్గొని మహా విజయం సందర్భంగా పటాకులు కాల్చుకొని మిఠాయిలు తిని సంబరాలు జరుపుకున్నారు.....!!



# కొడిమ్యాలలో విజయోత్సవ సంబరాలను జరుపుకున్న

**మండల బిజెపి నాయకులు.**

కొడిమ్యాల:నవంబర్ 23(తెలుగు వెలుగు).

మహారాష్ట్ర ఎన్నికల ఫలితాల్లో భాజపా కూటమి 221 సీట్లు గెలుపొందిన సందర్భంగా విజయోత్సవ సంబరాలను కొడిమ్యాల బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక అంగడి బజార్ గాంధీ చౌక్ లో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రాజేశం,తిరుపతి రెడ్డి,రాంచందర్ రావు, భూమేశ్, దేవేందర్, నరేష్ రాజు, రమేష్, చిరంజీవి, మహేందర్, శ్రీధర్,రాకేష్, రామస్వామి,కార్తీక్ నాయకులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేత

మెదక్ జిల్లా తెలుగు వెలుగు శివంపేట ప్రతినిధి

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు బాధితులకు ఆర్థికంగా బాసటగా నిలుస్తాయని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన ఆశమొల్ల అశోక్ కు ఎమ్మెల్యే సునీతారెడ్డి సహకారంతో ప్రభుత్వం నుండి మంజూరైన 45 వేల రూపాయల సీఎం రిలీఫ్ పండ్ చెక్కును శనివారం పిల్లుట్ల గ్రామంలో మండల సీనియర్ నాయకులు నాయిని దామోదర్ రెడ్డి, చింత స్వామి, బబ్బురి వెంకటేష్ యాదవ్, పిల్లి శివకుమార్ చేతులమీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈసందర్భంగా చింత స్వామి మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రిలో చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కొత్తపేట ఆశమొల్ల అశోక్ ను ప్రభుత్వం నుండి ఆర్థికంగా ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి చొరవతో సీఎం రిలీఫ్ పండ్ చెక్కును మంజూరు చేయించడం గొప్పదని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో హంసాన్ పల్లి రాంరెడ్డి, డాక్టర్ సంద్ర సుదర్శన్, పెద్దగౌడ బుర్ర పెద్దపోచగౌడ్, పిల్లి కృష్ణ, కమ్మరి సురేష్, బోను పుల్లయ్య, గుల్లయ్యగారి రాములు,జనుముల గణేష్, పిల్లి పెద్ద వెంకటయ్య, కిష్టయ్య, సాలే వెంకటేష్, కర్రె శ్రీనివాస్ గౌడ్, పిల్లి శ్రీనివాస్, చిన్న వెంకటయ్య, మోనెగారి సత్తయ్య, డప్పు వెంకటేష్, గాండ్ల రాములు, మంగళపర్తి మల్లేష్, గాండ్ల అంజయ్య,తదితరులు పాల్గొన్నారు.



# మెదక్ జిల్లా కేంద్రంలో ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

మెదక్, నవంబర్ 23:(తెలుగు వెలుగు ప్రతినిధి),

మహిళా శక్తి భవన నిర్మాణానికి కేటాయించే భూమిని శనివారం కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళా శక్తి భవన నిర్మాణానికి పట్టణ సమీపంలోని జాన్సన్ చౌరస్తా ఐటిఐ కళాశాల వెనుక భాగంలో గల సర్వే నెంబర్145/2 లో ఒక ఎకరం భూమి కేటాయించినట్లు కలెక్టర్ తెలిపారు. మహిళాశక్తి భవన నిర్మాణానికి ప్రభుత్వం 5 కోట్ల రూపాయలు కేటాయించిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ,జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, పంచాయతీ రాజ్ ఈ నర్సింలు, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు , తదితరులు పాల్గొన్నారు.





# ప్రభుత్వ, ప్రైవేట్ హాస్పిటల్స్‌లో ఫైర్ సేఫ్టీ మెజర్స్‌పై ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ సమీక్ష

హైదరాబాద్ తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి

శనివారం ఉదయం ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో మంత్రి టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఇటీవల ఉత్తర ప్రదేశ్‌లోని ఓ దవాఖానలో ఫైర్ యాక్సిడెంట్ జరిగి పిల్లలు చనిపోయిన ఘటనపై మంత్రి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు బాధాకరం అని మంత్రి పేర్కొన్నారు.రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు హాస్పిటల్స్ ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలని అదికారులను మంత్రి ఆదేశించారు.ప్రభుత్వ దవాఖాన్లలో ఫైర్ సేఫ్టీపై తనిఖీలు చేసి, నివేదిక తయారు చేయాలని సూచించారు.లి తనిఖీల కోసం వెంటనే పది బృందాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఈ బృందాలు తొలుత గాంధీ, ఉస్మానియా, నీలోఫర్, ఎంజీఎం వంటి పెద్ద హాస్పిటళ్లలో తనిఖీలు చేసి నివేదిక ఇవ్వాలన్నారు.ఫైర్ అలార్మ్స్, స్మోక్ డిటెక్టర్స్ ఉన్నదీ, లేనిది పరిశీలించాలన్నారు.మంటలను ఆర్పే యంత్రాలు సరిపడా ఉన్నాయో? లేవో చూడాలని, వాటి తుది గడువు తేదీలను చెక్ చేయాలని సూచించారు.ఫైర్ సేఫ్టీ, మంటలను ఆర్పే యంత్రాల వినియోగంపై హాస్పిటళ్లలో పనిచేసే సెక్యూరిటీ, ఇతర సిబ్బందికి ట్రైనింగ్ ఇవ్వాలని ఆదేశించారు.హాస్పిటళ్లలో పవర్ సప్లై సిస్టమ్‌ను పరిశీలించాలని, పాత ఎలక్ట్రిక్ కేబుల్స్ ఉంటే, వాటి స్థానంలో, నాణ్యమైన కొత్త కేబుల్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఫైర్ సేఫ్టీ, షార్ట్ సర్క్యూట్‌కు సంబంధించి ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు.హాస్పిటల్‌కు సమీపంలోని ఫైర్ స్టేషన్ సిబ్బందితో హాస్పిటల్ అధికారులు టచ్‌లో ఉండాలని, హాస్పిటల్స్‌లో రెగ్యులర్‌గా ఫైర్ సేఫ్టీ మాక్‌డ్రిల్స్ నిర్వహించాలని ఆదేశించారు.ప్రతి హాస్పిటల్‌కు ప్లాన్ రూపొందించాలని, ఆ ప్లాన్‌పై డాక్టర్లు, స్టాఫ్‌కు అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు.ప్లాన్‌కు సంబంధించిన సైన్ బోర్డులను హాస్పిటల్స్‌లో ఏర్పాటు చేయాలన్నారు.



# శాస్త్రీయ విజ్ఞానమే దేశ అభివృద్ధికి పునాది... ఎస్ ఐ శంకర్..

**సైంటిఫిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యుడు నరేష్,**

తెలుగు వెలుగు న్యూస్ పెద్ద శంకరంపేట్

శాస్త్రీయ విజ్ఞానం దేశాభివృద్ధికి పునాదని ఎస్ ఐ శంకర్, సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యుడు ఉప్పులేటి నరేష్ అన్నారు. జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు అల్లాదుర్గ్ సీఐ రేణుక రెడ్డి ఆధ్వర్యంలో శంకరంపేట పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం మరియు ప్రభుత్వ మోడల్ స్కూల్ లో మహిళల రక్షణ- వ్యక్తిత్వ వికాసం- సైన్సు- మూఢనమ్మకాల నిర్మూలన అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా ఎస్ఐ శంకర్, ఉప్పులేటి నరేష్ హాజరై మాట్లాడుతూ సమాజంలోని మూఢనమ్మకాలను విద్యార్థులు వదిలిపెట్టి శాస్త్రీయ సమాజ నిర్మాణానికి నడుం బిగించాలని. దొంగ స్వాములు భూత వైద్యులు ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని ఆర్థికంగా సామాజికంగా మోసం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.మూఢనమ్మకాలు లేని శాస్త్రీయ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. బాల్యవివాహాలకు విద్యార్థులు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఉప్పులేటి నరేష్ మాంత్రికులు భూత వైద్యులు మోసం చేసే కుట్రలను సైన్స్ మ్యాజిక్ షో ద్వారా విద్యార్థులకు వాటి వెనుక దాగి ఉన్న రహస్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ విటల్, పోలీస్ సిబ్బంది జ్యోతి, రమేష్, రవి, స్పెషల్ ఆఫీసర్ విజయ, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు,





# రాష్ట్రంలోనే అత్యల్పంగా నమోదైన ఉష్ణోగ్రతలు, సిర్పూర్ (యూ) లో 9.9ళీ డిగ్రీలు

**కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా**
**తెలంగాణ తెలుగు వెలుగు జిల్లా ప్రతినిధి, నవంబర్ : 23**

ఆసిఫాబాద్ : కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (యూ ) మండలంలో రోజురోజుకి ఉష్ణోగ్రత తగ్గుతూ రాత్రిపూట చలి తీవ్రత పెరుగుతోంది. శుక్రవారం రాత్రి నమోదైన ఉష్ణోగ్రత రాష్ట్రంలోనే నమోదైన ఉష్ణోగ్రతలో అత్యల్పముగా 9.9ళీ డిగ్రీలు నమోదయింది. సిర్పూర్ యు మండలానికి చుట్టుపక్కల దట్టమైన అడవి తీవ్రంగా పెరిగిన చలితో సిర్పూర్ మండలం తో పాటు చుట్టుపక్కల మండలాల ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. చలి తీవ్రతతో వ్యవసాయ పనులు చేయలేకపోతున్నామని రైతులు వాపోతున్నారు. సాయంత్రం ఐదు గంటల నుండి చలిగాలిలు వీస్తున్నాయి, దీంతో వ్యవసాయ పనులకు ఆటంకం కలుగుతుంది. సిర్పూర్ యు పాములవాడ, సీత గొంది, రాఘపూర్, మహాగావ్, నెట్నూర్, కొద్దిగూడ, పుల్లారా, శెట్టిహడాపూర్, కేరమేరి మండలాల్లో కూడా చలి తీవ్రత బాగా పెరిగింది.



## రూ17.14 కోట్లతో మానకొండూర్ నియోజకవర్గంలో
# అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు

**(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 23)**



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం(ఎంజీఎన్ఆర్ఈజీ) కింద 17.14 కోట్ల రూపాయల అంచనాలతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్టు మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. ఈ మేరకు ఆయా జిల్లా కలెక్టర్ లకు ప్రతిపాదనలు అందజేసినట్టు ఆయన పేర్కొన్నారు. మానకొండూర్ మండలానికి 3.02 కోట్ల రూపాయలు,శంకరపట్నం మండలానికి 3 కోట్లు, తిమ్మాపూర్ మండలానికి మూడు కోట్లు, గన్నేరువరం మండలానికి 2.21 కోట్లు, బెజ్జంకి మండలానికి 2.87 కోట్లు, ఇల్లంతకుంట మండలానికి 3.04 కోట్ల రూపాయల మంజూరు కోసం ప్రతిపాదనలు పంపినట్టు ఎమ్మెల్యే వివరించారు. పాలనాపరమైన అనుమతులు మంజూరు కాగానే ఆయా మండలాల్లో పనులను వచ్చే వారంలో చేపడతామని పేర్కొన్నారు.నియోజకవర్గంలో నూతనంగా ఏర్పడిన గ్రామపంచాయతీలలో పంచాయతీ భవనాలు, అంగన్ వాడీ కేంద్రాలకు భవనాలు నిర్మించడంతోపాటు ప్రభుత్వ పాఠశాలల్లో టాయిలెట్లు, ప్రహరీ గోడల నిర్మాణం చేపడతామన్నారు. అంతేకాకుండా రవాణా సౌకర్యాలు మెరుగుపర్చడం కోసం గ్రామాల్లో అంతర్గతంగా సీసీ రోడ్లు నిర్మిస్తామని ఆయన తెలిపారు.

# మహారాష్ట్రలో ఎన్నికల్లో బిజెపి గెలుపు పట్ల హర్షం

## పేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్...

**తెలుగు వెలుగు న్యూస్ పెద్ద శంకరంపేట్**

మహారాష్ట్ర ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అత్యధిక మెజార్టీతో గెలుపొందడం పట్ల పెద్ద శంకరంపేట మండలం బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్ హర్షం వ్యక్తం చేశారు.. శనివారం పెద్ద శంకరంపేట భారతీయ జనతా పార్టీ కార్యాలయం వద్ద బిజెపి నాయకులు కార్యకర్తలు మహారాష్ట్రలో బిజెపి గెలుపొందడంతో బాణసంచా కాల్చి మిఠాయిలు తినిపించుకున్నారు.. బిజెపి కూటముతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా జరిగిన ఉప ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి మంచి ఫలితాలు సాధించడం జరిగింది అన్నారు.. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు బండల శ్రావణ్ కుమార్.. మంగలి కృష్ణ.. బిజెపి నాయకులు. ఎర్ర శ్రీహరి ..అంజన్న.. రాజు.. సాయికుమార్.. భూమేశ్వర్ .. వెంకయ్య.. సత్యనారాయణ.. తదితరులు పాల్గొన్నారు..





## ఈనెల 26 జరిగే నిలిచిన కార్యక్రమం
# జయప్రదం చేయండి

**మోడీ రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా 26న ఖమ్మం కలెక్టర్ ఆఫీస్ ముందు జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి**

**బచ్చోడులో విస్తృతంగా ప్రచారం చేస్తున్న అఖిల భారత రైతు కూలీ సంఘం (ఎ ఐ కె ఎం ఎస్) నాయకులు**

**తెలుగు వెలుగు కూసుమంచి నవంబర్ 23**

సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్కేయం) రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా తిరుమలయపాలెం మండలం బచ్చోడు గ్రామంలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) ఖమ్మం జిల్లా కార్యదర్శి గొర్రెపాటి రమేష్ మాట్లాడుతూ బిజెపి కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మూడు రైతు వ్యతిరేక నల్ల చట్టాలను కార్మికుల నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ లక్షలాదిమంది రైతుల కార్మికులతో 13 నెలల పాటు సాగిన వీరోచిత ఢిల్లీ రైతాంగ ఉద్యమంలో 800 మంది అమరులైన ఉద్యమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఉద్యమానికి దేశ ప్రజలకు క్షమార్పణలు చెప్పి రైతులకు,కార్మికులకు నష్టదాయకమైన చట్టాలను రద్దు చేస్తానని %మీస్రా% పంటల గిట్టుబాటు ధర చట్టం అమలు చేస్తానని పార్లమెంట్ సాక్షిగా లిఖితపూర్వకంగా రాసి ఇచ్చి వాటిని రద్దు చేయకుండా దేశంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి తిరిగి అట్టి చట్టాలను మరల దొడ్డి దారిన ప్రవేశపెట్టి అమలకు పూనుకున్నాడని బహుళ జాతి కంపెనీలకు బడ పారిశ్రామికవేత్తలకు తాకట్టు పెట్టినాడని దీని మూలంగా అన్ని వర్గాల ప్రజలు తీవ్ర సంక్షోభానికి గురి అయ్యే పరిస్థితికి వచ్చిందని సాధించుకున్న హక్కులను చట్టాలను కాపాడుకొనుటకై అన్ని వర్గాల ప్రజలు ఐక్యమై ఉద్యమించాలని అందులో భాగంగా ఎస్ కే యం ఆధ్వర్యంలో ఈనెల 26న ఖమ్మం కలెక్టరేట్ ముందు జరిగే నిరసన ధర్నా కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు పోలీస్ సంఘం ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు పేరా వెంకటేశ్వర్లు మండల నాయకులు శ్రీనివాసరెడ్డి, పిరం పట్టాభి,రామచంద్ర, భారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్టియు జిల్లా నాయకులు నందిపాటి ఉపేందర్, ఎల్లయ్య,యువజన సంఘం నాయకులు రామకృష్ణ, వీరబాబు తదితరులు పాల్గొన్నారు ఇట్లు గొర్రెపాటి రమేష్



# శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవాల "కరపత్రము" ఆవిష్కరణ.

**కొడిమ్యాల:నవంబర్23(తెలుగు వెలుగు).**

కొడిమ్యాల మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ప్రతిష్ట జరిగి సంవత్సరం గడిచిన సందర్భంగా డిసెంబర్ 4,5,6 రోజులలో ఆలయ ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించడం జరుగుతుంది.శనివారం రోజున ఆలయ ప్రాంగణంలో "కరపత్రము" మరియు "ప్రచార రథము" ప్రారంభించడమైనది.ఇట్టి కరపత్రం ద్వారా ఆలయ నిర్మాణ కమిటీ,అర్చకులు,ప్రతి గడపగడపకు చేరుకొని బ్రహ్మోత్సవాలకు ఆహ్వాన పత్రిక భక్తులకు అందజేస్తారు.ఇట్టి బ్రహ్మోత్సవాలలో 5వ తేది స్వామి వారి కళ్యాణం,6వ తేది రథోత్సవం నిర్వహించడం జరుగుతుంది. కావున దాతలు,భక్తులు,అన్ని గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాల్సిందిగా కోరడమైనది.ఇట్టి కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ,అర్చకులు,భక్తులు, దాతలు పాల్గొన్నారు.



# మాజీ మంత్రి కేటిఆర్ ను తన చిన్న కుమారుడు డాక్టర్ అనిల్ వివాహానికి ఆహ్వాన పత్రిక అందించిన

## - మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్

**హైదరాబాద్ తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి :-**

ఈనెల 27వ తేదీన హైదరాబాదులోని బిఎంఆర్ కన్వెన్షన్ లో జరగనున్న డాక్టర్ ఉప్పల అనిల్ – డాక్టర్ భావన వివాహ మహోత్సవానికి రావలసిందిగా మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ గారిని నందిని నగర్,హైదరాబాద్ వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వివాహ ఆహ్వాన పత్రికను అందించారు



## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో
# విజయోత్సవ

**ప్రియాంక గాంధీ గెలుపు సందర్భంగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విజయోత్సవ సంబరాలు**

**సంబరాల్లో పాల్గొన్న డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు..**

**తెలుగు వెలుగు ప్రతినిధి**

వాయనాడ్ లో ప్రియాంక గాంధీ అత్యధిక మెజారిటీ తో గెలవడం తో పాటు జార?ండ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి నందుకు గాను ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఈసంబరాల్లో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్,మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు తో కలిసి పాల్గొన్నారు..ఈసందర్భంగా రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ జార?ండ్ లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారు ఎన్నికల ఇంచార్జి గా ఉండి పార్టీ గెలుపునకు కృషి చేశారన్నారు.కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓట్లేసిన జార?ండ్ ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.జార?ండ్ లో కాంగ్రెస్ పార్టీ గెలుపుతో బిజెపి పై ప్రజల్లో ఎంత వ్యతిరేకత ఉందో అర్థం అవుతుందని ఆయన చెప్పారు.వాయనాడ్ లో ప్రియాంక గాంధీ గారిని ప్రజలు అత్యధిక మెజారిటీ తో గెలిపించారని ఆయన తెలిపారు..ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దోబ్బల సౌజన్య,కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మోక్క శేఖర్ గౌడ్,గౌస్, కార్పొరేటర్ మలీదు వెంకటేశ్వర్లు, బాణాల లక్ష్మణ్,మద్దినేని రమేష్,ఏలూరి రవి తదితరులు పాల్గొన్నారు..




# యోగా శిక్షణను వినియోగించుకోవాలి.

## యోగ శిక్షకురాలు మౌనిక...

**( తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబరు 23)**

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం బోర్నపల్లి ఆయుర్వేద డిస్పెన్సరీలో యోగా శిక్షణ తరగతులు శనివారం ప్రారంభించారు..యోగ శిక్షణ ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి 9 గంటల వరకు శిక్షణ ఇస్తున్నట్లు యోగ శిక్షకురాలు మౌనిక తెలిపారు. పి హెచ్ సి పరిధిలోని ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు కు యోగ పై అవగాహన కల్పించారు.కావున ప్రజలు శిక్షణను వినియోగించుకోవాల్సిందిగా తెలిపారు. కార్యక్రమంలో ఆయుర్వేద మెడికల్ ఆఫీసర్ సర్ డాక్టర్ బి.సరోజన,ఎఫ్ ఎన్ ఓ తదితరులు పాల్గొన్నారు.



# పంట అవశేషాలు తగలబెట్టిన దృశ్యాన్ని చూసిన వ్యవసాయ అధికారి సరిత

**తెలుగు వెలుగు కూసుమంచి నవంబర్ 23**

ఈరోజు కూసుమంచి మండలంలోని జుజ్జులరావుపేట గ్రామంలో వరి కొయ్యలను తగలబెడుతున్న రైతుల వ్యవసాయ క్షేత్రాలను కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీమతి సరిత సందర్శించి రైతులకు వరి కొయ్యలను తగలబెట్టడం ద్వారా కలిగే దుష్ప్రభావాలను వివరించారు. వరికొయ్యలను తగలబెట్టడం ద్వారా భూమిలో సేంద్రీయ కర్బన శాతం తగ్గి కొంతకాలానికి భూమి నిస్సారంగా మారుతుందని తెలియజేశారు. ఒక టన్ను వ్యర్థాలను తగలబెట్టడం ద్వారా 60 కిలోలు కార్బన్ మోనాక్సైడ్ మరియు 1400 కిలోల కార్బన్ డయాక్సైడ్ వాతావరణంలో కలిసిపోతుందని తద్వారా వాయు కాలుష్యం విపరీతంగా పెరుగుతుందని తెలియజేశారు. భూమిలో ఉన్న ఉపయోగకరమైన సూక్ష్మజీవులు చనిపోతాయని, భూమిలోని తేమశాతం తగ్గుతుందని తెలియజేశారు. కావున రైతులందరూ వరి పంట అవశేషాలను తగలబెట్టకుండా భూమిలో కలియదున్నడం వల్ల భూసారం పెరుగుతుందని, భూమికి అవసరమైన పోషకాలు అందుతాయని, సేంద్రియ కర్బన శాతం పెరుగుతుందని తెలియజేశారు. సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ లేదా డీకంపోజర్ల వంటివి ఉపయోగించి భూమిలో కలియదున్నాలని సూచించారు. అనంతరం జుజ్జులరావుపేట మరియు మల్లేపల్లి గ్రామాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. రైతులందరూ నాణ్యత ప్రమాణాలను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి, వ్యవసాయ విస్తరణ అధికారులు సాయిరాం, వంశీ మరియు రైతులు పాల్గొన్నారు.





# గంజాయి మొక్కలు సాగు చేసిన వ్యక్తికి ఐదేళ్లు జైలు శిక్ష..రూ. 25,000 జరిమానా.

**సంగారెడ్డి జిల్లా తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి .**

వ్యవసాయ భూమిలో పంటలు సాగు చేస్తే.. పదోపరకు ఆదాయం వస్తుందని, పంటతోపాటు పంట చేనులో గంజాయి మొక్కలు సాగిస్తే లక్షల లాభం గడించవచ్చునని భావించిన వ్యక్తికి సంగారెడ్డిలో ఐదేళ్ల జైలు శిక్షతో పాటు, రూ. 25000 జరిమానా విధిస్తూ జిల్లా న్యాయమూర్తి తీర్పునిచ్చారు.సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం పెద్దలోని గ్రామంలో మంగలి వెంకటేశం అనే వ్యక్తి గంజాయి సాగు చేశాడు.2018 నవంబర్ 6న ఎక్సైజ్ సీఐ మధుబాబు సిబ్బందితో దాడి చేసి 36 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నారు.గంజాయి సాగు చేసిన వ్యక్తిపై నమోదు చేసిన కేసు శనివారం సంగారెడ్డి జిల్లాలోని ఫస్ట్ అడిషనల్ డిస్ట్రిక్ట్ న్యాయమూర్తి శ్రీమతి జయంతి గంజాయి సాగు వెంకటేశ్వర్లకు ఐదేళ్ల జైలు శిక్ష, రూ. 25000 జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు.గంజాయి సాగు చేసిన వ్యక్తికి శిక్ష పడడానికి అన్ని రకాల చర్యలు చేపట్టిన ఎక్సైజ్ సీఐ మధుబాబు తో పాటు సిబ్బందిని ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ వి.బి. కమలహాసన్ రెడ్డి, హైదరాబాద్ డిప్యూటీ కమిషనర్ కే ఏ బి శాస్త్రి, అభినందించారు.



# ప్రజా పాలన పై సారధి కళాకారుల ఆట,పాట

**(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 23)**

రాష్ట్ర ప్రభుత్వం మొదటి వజ్రోత్సవాలలో భాగంగా ప్రవేశపెడుతున్న ఆరు గ్యారంటీల అమలు పై జిల్లా కలెక్టర్ పమేలసత్పతి సూచన మేరకు సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి లక్ష్మణ్ కుమార్ నేతృత్వంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం చొప్పదండి మండల కేంద్రంలో మున్సిపల్ కమిషనర్ కే .నాగరాజు సమక్షంలో సంక్షేమ పథకాలను వివరిస్తూ ఆట,పాటలతో అలరించారు చొప్పదండి మండలంలోని చాకుంటా, కొలిమికుంట గ్రామాలలోను కళా ప్రదర్శన నిర్వహించారు ఆయా గ్రామాల కార్యదర్శులు,ఆశావర్కర్లు, అంగన్వాడీలు,ఎఎన్ఎంలు భాగస్వాములయ్యారు కార్యక్రమంలో కళాకారులు దుర్గం మురళి,ఓల్లాల వాణి,పొద్దుపొడుపు శంకర్, కైరి తిరుపతిగౌడ్,గొల్లపల్లి శ్రీకాంత్ చారి,సోనీ పటేల్, రాధా,సంధ్య,అర్చన,ఉదయ, నవాజ్ తదితరులు పాల్గొన్నారు.



# కొత్త ఓటర్ నమోదు, సవరణలకు ప్రత్యేక క్యాంపు.

## మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు..

**( తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 23 )**

ఇల్లంతకుంట మండలంలో 18 సంవత్సరాల నిండిన యువతి యువకులు కొత్త ఓటర్గా నమోదు చేసుకొనుటకు అలాగే ఓటరు జాబితాలో ఏవైనా చేర్పులు మార్పులు పేర్ల తొలగింపులు సవరణకు రెండు రోజుల ఏర్పాటు చేశారన్నారు ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు రామారావు మాట్లాడుతూ.. 1 జనవరి 2025 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు కొత్త ఓటర్ గా నమోదు చేయుటకు తొలగింపులు,సవరణలకు ఎన్నికల సంఘం వారు సిఫార్సు చేసిన ఫారం 6, 7 ,8 ఫారాలు క్లెయిమ్లు దరఖాస్తు చేయుటకు నవంబర్ 24 చివరి రోజు కావున ఇల్లంతకుంట మండలంలోని 18 గ్రామాల పోలింగ్ కేంద్రాలలో స్పెషల్ క్యాంపన్ డేస్ నిర్వహిస్తున్నారని తెలిపారు. సంబంధిత బి ఎల్ ఓ లు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు అందుబాటులో ఉంటారని ఈ అవకాశాన్ని ఇల్లంతకుంట మండలంలో ఉన్న యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోడిశాల పరమేష్, మల్లేష్,ఎండీ లాల్ ,శ్రీపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# తాగునీటి సమస్య తో సహనం కోల్పోయిన మహిళలు గ్రామ పంచాయతీ ముట్టడి

**(సంగారెడ్డి జిల్లా తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి)**

కోహెడ మండలం బస్వాపూర్ గ్రామంలో గత రెండు నెలల నుండి తాగునీటి కట కటతో తీవ్ర ఇబ్బంది ఏర్పడగా సహనం కోల్పోయిన మహిళలు గ్రామ పంచాయతీని ముట్టడించారు.తమ నీటిసమస్య పట్టించుకోని అధికారులను నీలదీయగా అందుబాటులో నోడల్ అధికారులు లేరని ఇంచార్జి గ్రామ సెక్రటరీ మహిళలను సముదాయించి త్వరలో జిల్లా ఉన్నతధికారులకు సమస్య తెలియజేసీ నీటి సమస్య పరిష్కరిస్తామని తెలిపారు.తమ గ్రామానికి పూర్తి స్థాయి గ్రామ సెక్రటరీ ని నియమించి గ్రామం లో సమస్యలు పరిష్కరించే విధంగా అధికారులు అందుబాటులో ఉండాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేశారు.



# మోదీ నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారు మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలతో మరోసారి స్పష్టం

## కాంగ్రెస్ తప్పుడు ప్రచారాన్ని మహా ప్రజలు నమ్మలేదు

## బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి

**సంగారెడ్డి తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి:-**

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఎన్డీయే కూటమి మరోసారి ఘన విజయం సాధించడం పట్ల భారతీయ జనతా పార్టీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. బీజేపీ మరోమారు అధికారం చేపట్టనున్నట్లు ఆమె చెప్పారు. ప్రధాని మోదీపై నమ్మకం, దేశాభివృద్ధికి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై మహారాష్ట్ర రాష్ట్ర ప్రజలు మంచి విజయాన్ని అందించినట్లు తెలిపారు. దేశ ప్రజలు మోదీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారు అనేందుకు ఈ ఫలితాలు నిదర్శనం అని శ్రీమతి గోదావరి అంజిరెడ్డి పేర్కొన్నారు. ఇండియా కూటమి ఇచ్చిన మోసపూరిత వాగ్దానాలను మహారాష్ట్ర ప్రజలు తిరస్కరించారని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో ఇచ్చిన హామీలను అమలు చేయలేదనే విషయం మహారాష్ట్ర ప్రజలు అర్థం చేసుకొని... ఇండియా కూటమిని ఓడించారని స్పష్టం చేశారు. మహా ప్రజలు పార్టీపై నమ్మకం ఉంచడం సంతోషకరమని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణలోనూ కాంగ్రెస్ కు ఓటమి తప్పదని గోదావరి అంజిరెడ్డి చెప్పారు. గ్యారెంటిల పేరుతో అధికారం చేపట్టిన కాంగ్రెస్ కు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వెంకట నరసింహారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అనంత రావుకులకర్ణి కొల్కురి రాజశేఖర్ రెడ్డి జిల్లా కార్యాలయ కార్యదర్శి దోమల విజయకుమార్ జహీరాబాద్ అసెంబ్లీ కన్వీనర్ జగన్నాథ్ తదితరులు పాల్గొన్నారు



# బొల్లారంకి నూతనంగా వచ్చిన సిఐ ని సన్మానించిన గుండ్ల మహేందర్ రెడ్డి

**తెలుగు వెలుగు ప్రతినిధి పటాన్చెరు 2024 నవంబర్ 23**

బొల్లారం పోలీస్ స్టేషన్ లో సి.ఐ బాధ్యతలు చేపట్టిన రవీందర్ రెడ్డిని కాంగ్రెస్ నాయకులు గుండ్ల మహేందర్ రెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిఐ ని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పారిశ్రామిక వార్డులో శాంతిభద్రతల స్థాపనకు తమ వంతు సహకారాన్ని అందిస్తామని తెలిపారు. అనంతరం బదిలీపై ఐజిపి కార్యాలయానికి వెళ్లిన సి.ఐ గంగాధర్ మున్సిపాలిటీ పరిధిలో శాంతి భద్రతల స్థాపనకు చేసిన కృషిని అభినందించారు. బాధ్యతగా విధులు నిర్వహించడమే కాకుండా మానవీయ కోణంలో స్పందించి అండగా నిలబడ్డారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాలతో పాటు, బాధితుల పక్షాన నిలబడిన అధికారిగా పేరు తెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో రూపేష్,సందీప్ రెడ్డి, జాకిర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# భారతీయ సంస్కృతిని పటిష్టం చేసే అవసరం ఎంతైనా ఉంది: రాష్ట్రపతి

**హైదరాబాద్:నవంబర్ 22 తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

హైదరాబాద్ భారతీయ సంస్కృతి ఆచారాలను నిరంతరం పటిష్టం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము అన్నారు. హైదరాబాద్ లోని శిల్పారామం లో కోటి దీపోత్సవానికి విశిష్ట అతిథిగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హాజరయ్యారు.కోటి దీపోత్సవం వేదికగా భక్తులను ఉద్దేశించి రాష్ట్ర పతి ముర్ము ప్రసంగించారు. దీపాలతో ప్రతి కార్యక్రమా న్ని ప్రారంభించడం మన సంప్రదాయమని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. కోటి దీపోత్సవంలో పాల్గొ నడం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. కార్తీక మాసంలో అందరూ శివున్ని కొలుస్తారన్నారు. అసత్యంపై సత్యం గెలిచిన పండగ ఇది అని.. తెలుగు నేలపై కార్తీక మాసం వేళ కోటి దీపోత్సవం చేయడం ఎంతో ఆనందమని హర్షం వ్యక్తం చేశారు. అందరూ ఒక్కటై దీపాలు వెలిగించడం ఏకత్వాన్ని సూచిస్తుందని కోటి దీపోత్సవం వేదికపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు.అంతకు ముందు కోటి దీపోత్సవానికి విశిష్ట అతిథిగా హాజరైన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో పాటు తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పాల్గొన్నారు. వారితో పాటు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మంత్రి సీతక్క కోటి దీపోత్సవంలో పాల్గొ న్నారు. కోటి దీపోత్సవ వేడుకలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దీప ప్రజ్వలన చేశారు.కోటి దీపోత్సవంలో పూరీ జగన్నాథునికి రాష్ట్రపతి ముర్ము ప్రత్యేక పూజలు చేశారు. యాదగిరి శ్రీలక్ష్మీనరసింహస్వామికి రాష్ట్రపతి పట్టువస్త్రాలు సమర్పించారు. తొలి కార్తీక దీపాన్ని రాష్ట్రపతి వెలిగించారు..



# హైదరాబాద్ కలెక్టరేట్లో బీసీ కమీషన్ చైర్మన్ ను కలిసి మెమోరండం అందజేసిన రాష్ట్ర నాయకులు.

**(తెలుగు వెలుగు ప్రతినిధి నవంబర్ 23)**

హైదరాబాద్ కలెక్టరేట్ కార్యాలయంలో శనివారం తెలంగాణ రాష్ట్ర బీసీ కమీషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ ని కలిసి రజకుల సమస్యలపై మెమోరండం అందజేసిన తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి ముత్యాల నర్సింగరావు, రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి బేగంపేట నర్సింహులు.రాష్ట్ర అధికార ప్రతినిధి ముత్యాల నర్సింగరావు మాట్లాడుతూ..77 సం.ల ఎస్సీ జాబితాలో చేర్చాలని పోరాటం చేస్తున్న మాకు న్యాయం చేయాలని,రజక ఫెడరేషన్ ను ఏర్పాటు చేసి చైర్మన్ నియమించాలని,10 లక్షల రూ. రజక బంధు ప్రకటించాలని,45 సం.లు నిండిన వృత్తిదారులకు పించన్ ఇవ్వాలని, ప్రభుత్వ కార్యాలయాల్లో ధోభీ పోస్టులు,కాంట్రాక్టు మాకే కేటాయించాలని, మండల కేంద్రంలో అధునాతన మోడ్రన్ వాషింగ్ మిషనరి ఏర్పాటు చేయాలని, 10 లక్షల జీవిత బీమా సౌకర్యం కల్పించాలని బీసీ కమీషన్ చైర్మన్ నిరంజన్ దృష్టికి తీసుకువెళ్లారు అందుకు వారు సానుకూలంగా స్పందిస్తూ త్వరలో మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.



# తేమ శాతంతో సంబంధం లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలి:

## తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి శోభన్ నాయక్ డిమాండ్..

## ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన...

**-కూసుమంచి తెలుగు వెలుగు ప్రతినిధి**

రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించిన తర్వాత తేమతో సంబంధం లేకుండా ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బొంతు రాంబాబు, మాదినేని రమేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు శనివారం మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు .ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ... రైతులు ఆరుగాలం పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించిన వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, తేమశాతంతో ఆలస్యం చేసి రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని, రానున్న రెండు మూడు రోజుల్లో తుఫాను ప్రభావం ఉండటం వల్ల రైతుల పంట తడవకోకుండా వచ్చిన ధాన్యాన్ని వచ్చినట్టే కాటాలు వేసుకుని రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా కాటాలు కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బొంతు రాంబాబు, మాదినేని రమేష్,మండల అధ్యక్ష కార్యదర్శులు తోటకూరి రాజశేఖర్ బిక్కసాని గంగాధర్, జిల్లా నాయకులు మల్లెల సన్మత్ రావు యడవల్లి రమణరెడ్డి, చలపతిరావు, రామారావు శ్రీనివాసరావు, రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.



# చెరువులోకి చేపపిల్లలను వదిలిన

## ఎమ్మెల్యే చింత ప్రభాకర్

**సంగారెడ్డి జిల్లా తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

చెరువులపై ఆధారపడి జీవనోపాధి పొందుతున్న మత్స్యకారులకు అన్ని రకాల చేపపిల్లలను సకాలంలో అందజేయాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సంబంధిత అధికారులకు సూచించారు. సదాశివపేటలోని ఊబ చెరువులో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ స్థానిక బిఆర్ఎస్ నేతలతో కలసి 28 వేల చేపపిల్లలని చెరువులోకి వదిలిపెట్టారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడారు...బీఆర్ఎస్ హయాంలో మత్స్యకారులకు 100 శాతం ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేయగా అప్పుడు నీలి విప్లవంగా చర్యలు చేపట్టి మత్స్యకారులకు చేతి నిండా పని కల్పించిందని గుర్తు చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అందులో 50 శాతం మాత్రమే చేప పిల్లల పంపిణీకి చర్యలు తీసుకుంటున్నదని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆరోపించారు.సంగారెడ్డి నియోజకవర్గంలో ఈ సంవత్సరం పది చెరువులకు మాత్రమే చేపపిల్లల పంపిణీకి 10 లక్షల విత్తనానికి విలువ రూ. 17 లక్షల విలువతో పంపిణీ గావిస్తున్నారు, 40 సొసైటీ లకు గాను 2216 మంది లబ్ది పొందుతున్నారు. అయితే గత %దీ=రా% ప్రభుత్వంలో ప్రస్తుతం కేటాయించిన దానికి కంటే రెట్టిపుగా ఉండేది. ప్రస్తుత ప్రభుత్వం మత్స్యకారులకు అర్థికంగా ఇబ్బంది పడే విదంగా చర్యలు ఉన్నాయి. వృత్తిపై ఆధారపడిన మత్స్యకారులకు ఉపాధి మీద దెబ్బకొట్టిన విధంగా ప్రస్తుత ప్రభుత్వం తీరు ఉంది. కావున ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించి మత్స్యకారుల సంక్షేమం దృష్టిలో ఉంచికొని తగు చర్యలు తీసుకోగలరని ఎమ్మెల్యే గారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు..కార్యక్రమంలో నాయకులు శివరాజ్ పాటిల్, ఫిషరీస్ %రాణ%, మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్, కౌన్సిలర్లు సాతని శ్రీశైలం, ఇంద్రమోహన్, నాయకులు ముబీన్, నసిర్, మత్స్యకార సొసైటీ అధ్యక్షులు చాపల హనుమంతు, నల్ల సుధాకర్ స్థానిక నాయకులు పాల్గొన్నారు.





# ప్రియాంక గాంధీ విజయంతో
# కాంగ్రెస్ కు పునర్ వైభవం

## జార్ఖాండ్ లో రెండోసారి ఇండియా కూటమి విజయం హర్షనీయం



**-వచ్చే ఎన్నికల్లో మోడీ ఓటమి ఖాయమైంది..**

**మహారాష్ట్రలో ఎన్డీఏ కూటమి ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలి..**

**ప్రియాంక గాంధీకి ప్రత్యేక అభినందనలు**

**కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు**

(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 23)

వాయనాడ్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి బరిలోకి దిగిన కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీ అఖండ మెజార్టీతో విజయం సాధించడంతో రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి పునర్ వైభవం రాబోతున్నదని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. ప్రియాంక గాంధీ భారీ విజయం వైపుగా దూసుకెళ్తున్నందుకు ఆమెకు రాజేందర్ రావు ప్రత్యేక అభినందనలు తెలిపారు. శనివారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ జార్ఖాండ్ రాష్ట్రంలో రెండోసారి ఇండియా కూటమి అధికారంలోకి రావడం హర్షనీయమని పేర్కొన్నారు. అక్కడి ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓట్లు వేసి ఇండియా కూటమిని గెలిపించారని తెలిపారు. ఇండియా కుటుంబంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ప్రజలు నమ్మి ఓట్లు వేశారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ కరిష్మా వల్లే జార?ండ్లో ఇండియా కూటమి విజయం సాధించిందని పేర్కొన్నారు. మహారాష్ట్ర ఎన్నికల్లో ఓటమిని అంగీకరిస్తున్నామని, మహారాష్ట్రలో లాడ్లీ బెహనాతో పాటూ అన్నీ స్కీమ్ లు తూచ్ అనకుండా తూచా తప్పకుండా అమలు చేయాలని ఎన్డీఏ పక్షాలను కోరారు. కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమి ఓటమికి గల కారణాలపై సమీక్షించుకుంటామని పేర్కొ న్నారు. గ్రౌండ్ లెవెల్ లో మరింత కష్టపడి పనిచేసి తిరిగి మహారాష్ట్రలో ప్రజల ఆమోదం పొందుతామని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రధాని మోడీ ఓడిపోవడం ఖాయమని, తిరిగి కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇండియా కూటమి అధికారంలోకి రావడం ఖాయమని రాజేందర్ రావు ధీమా వ్యక్తం చేశారు. మహారాష్ట్రలో ఓటమిపై పార్టీ అధిష్టానం సమీక్షిస్తుందని, అందుకు గల కారణాలను విశ్లేషించి పార్టీ పునర్వైభవానికి ప్రత్యేక కృషి చేస్తుందని చెప్పారు. గ్రౌండ్ లెవెల్ నుంచి పార్టీని బలోపేతం చేసే అంశాలపై అధిష్టానం చర్యలు తీసుకుంటుందని, ఇందుకోసం నాయకులు, కార్యకర్తలను సంసిద్ధులు చేస్తుందని పేర్కొన్నారు. తొలిసారి ప్రత్యక్ష ఎన్నికల్లో బరిలో దిగిన ప్రియాంక గాంధీ వాయనాడు పార్లమెంట్ నియోజకవర్గం నుంచి దాదాపు 3 లక్షల పైగా మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని రాజేందర్ రావు ధీమా వ్యక్తం చేశారు. ఇది దేశ రాజకీయాలనే కీలక మలుపు తిప్పబోతుందని, కాంగ్రెస్ పార్టీలోనే పెద్ద ఎత్తున జోష్ నింపబోతున్నదని ఆనంద వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో కేంద్ర ప్రభుత్వానికి నూకలు చెల్లినట్లేనని, రోజురోజుకు ఆదానీ అవినీతి వ్యవహారం, ప్రజావ్యతిరేక విధానాలు అవలంభిస్తుండడం వల్ల ప్రధాని మోదీ ప్రజల్లో పలుచన అవుతున్నారని ఆరోపించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమని వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. ఆదానీ అవినీతి వ్యవహారాల వల్ల అంతర్జాతీయంగా దేశానికే చెడ్డ పేరు వస్తుందని, ఆదానీని ప్రధాని వెనకేసుకు రావడం సరైంది కాదని పేర్కొన్నారు. దీనిపై గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ విస్తృతంగా ప్రజలకు అవగాహన కల్పిస్తుందని, తద్వారా కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఎండగడుతామని రాజేందర్ రావు పేర్కొన్నారు.

### యాదవ బంధుమిత్రుల వనసమారాధన
# జయప్రదం చేయండి

**నేటి యాదవ బంధుమిత్రుల. వన సమారాధన కార్యక్రమంను జయప్రదం చేయండి**

**అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవాధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్**

తెలుగు వెలుగు ఖమ్మం నవంబర్ 23

ఈరోజు ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో జరిగే యాదవ కురుమ బంధుమిత్రుల వనభోజన కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పిలుపునిచ్చారు. శనివారం నాడు కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో జరిగిన యాదవ సభ్యుల సమావేశంలో మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ యాదవ మనసు మారధన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు తమదిగా భావించి విజయవంతం చేయాలని, ప్రకృతిని ఆస్వాదించడమే ప్రధాన ఉద్దేశంగా అన్ని కులాల భోజనాల కార్యక్రమం కార్తీక మాసంలో జరుగుతుందని, పురాణాల ప్రకారం అనాదిగా శ్రీకృష్ణుని ఆదేశానుసారం యాదవులు మొట్టమొదట వనభోజన కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని, దానిలో భాగంగా ఖమ్మం నగరంలోని చెరుకూరి మామిడి తోటలో ఈనెల 24న జరిగే యాదవ వన సమారాధన కార్యక్రమం వర్గాలు, పార్టీలకు అతీతంగా భారీ ఎత్తున జరుగుతుందని తెలిపారు. , ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కురుమ,అఖిల భారత యాదవ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి ఐలబోయిన రమేష్ యాదవ్,గొర్ల యశ్వంత్ యాదవ్, కొమురెల్లి మల్లన్న దేవస్థానం మాజీ చైర్మన్ సంపత్ కురుమ మరియు యాదవ సంఘం జాతీయ రాష్ట్ర జిల్లా నాయకులు మరియు జిల్లాలోని యాదవ కులానికి కురుమ కులానికి సంబంధించిన ప్రజా ప్రతినిధులు, వ్యాపారులు డాక్టర్లు న్యాయవాదులు, తదితరులు భారీ ఎత్తున పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేకల మల్లికార్జున యాదవ్, చింతల వెంకయ్య యాదవ్, అరిపిన్ని అశోక్ యాదవ్, అర్వలాల కృష్ణ, కేత బోయిన రాంబాబు అర్వసత్యం, అల్లిక బక్కయ్య, అరవ బాబు అరవ గంగయ్య,మరియు తదితరులు పాల్గొన్నారు



### కాంగ్రెస్ పార్టీ గెలుపు పై
# హర్షం వ్యక్తం చేసిన
## బీసీ సెల్ నాయకుడు వేణు

**జార్ఖాండ్ రాష్ట్రంలో కాంగ్రెస్ కూటమి గెలుపు పై హర్షం వ్యక్తం చేసిన**

**ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు బోయిన వేణు..**

తెలుగు వెలుగు కూసుమంచి నవంబర్ 23



జార్ఖాండ్ రాష్ట్రానికి ఎన్నికల ఇంచార్జి గా పనిచేసి కూటమి గెలుపుకు ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క గారి తీవ్రంగా కృషి చేశారన్నారు జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు బోయిన వేణు.పార్టీ గెలుపు కోసం భట్టి గారు తీవ్రంగా శ్రమించారని ఆయన అన్నారు. మరోవైపు కేరళలోని వాయనాడ్ లో ప్రియాంక గాంధీ అత్యధిక మెజార్టీతో గెలిసిందని ఆయన తెలిపారు.కాంగ్రెస్ కూటమిని గెలిపించిన జార్ఖాండ్ ప్రజలకు వేణు కృతజ్ఞత తెలిపారు...

# జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆకస్మిక తనిఖీ.

కొడిమ్యాల:నవంబర్ 23(తెలుగు వెలుగు).

కొడిమ్యాల మండల కేంద్రంలోని శనివారం రోజున ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఆరోగ్య కేంద్రంలోని ఫార్మసీ,ల్యాబ్ మరియు డెలివరీ రూమ్,ఐ ఎల్ ఆర్ లను పరిశీలించారు.రికార్డు, రిజిస్టర్ లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచుకోవాలని, ప్రజలకి కావలసిన వైద్య పరీక్షలు అన్నీ చేయాలని, లేబర్ రూమ్ పరిశుభ్రంగా ఉంచాలని, వ్యాక్సిన్ టెంపరేచర్ మెయింటైన్ అయ్యేలా చూడాలని తెలిపారు.తర్వాత కొడిమ్యాల ఆరోగ్య ఉప కేంద్రాన్ని పరిశీలించి చిన్నపిల్లలకు ఇచ్చే టీకాలను గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఏఎన్ఎంలు,ఆశాలు సమయపాలన పాటించాలని చెప్పారు.రిజిస్టర్లు,రికార్డులు పరిశీలించి అక్కడి నుండి నాచుపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. నాచుపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఎంక్వాస్ (ఎన్ క్యూ ఏ ఎస్) కు ఎంపికైన సందర్భంగా ఆరోగ్యం సిబ్బంది అందరూ కలిసికట్టుగా పనిచేసే విజయం సాధించాలని,రికార్డులు, రిజిస్టర్ లను ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోగలరని తెలిపారు. అక్కడే జరుగుతున్న చిన్నపిల్లల టీకాల కార్యక్రమాన్ని కూడా పరిశీలించారు.చిన్నపిల్లలకు టీకాలను జాగ్రత్తగా వేయాలని ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని టీకాలు వేసుకున్న వారి వివరాలను నమోదు చేసుకోవాలని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కే. ప్రమోద్ కుమార్,మండల వైద్యాధికారిని డాక్టర్ ఈ పరమేశ్వరి,డిపిఓ ఎన్సీడీ రవీందర్,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజశేఖర్,సూపర్వైజర్ వెంకట నరసమ్మ,ఫార్మసిస్టు శ్రీలత, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాస్ మరియు ఏఎన్ఎంలు,ఆశాలు పాల్గొన్నారు.





# మహారాష్ట్ర గెలుపు పై కరీంనగర్లో బీజేపీ శ్రేణుల సంబరాలు.

**మరాఠా ప్రజలు ఎన్డీఏ మోడీ ప్రభుత్వం పై విశ్వాసం ఉంచారు...**

**మోడీ ఇచ్చిన ఏక్ హైతో సేఫ్ హై నినాదాన్ని విజయవంతం చేశారు..**

**కాంగ్రెస్ కుల, మత రాజకీయాలను వ్యతిరేకించారు..**

**బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి..**

(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 23)



మహారాష్ట్రలో ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించడం పట్ల శనివారం రోజున కరీంనగర్ బిజెపి జిల్లా శాఖ పట్టణంలోని తెలంగాణ చౌక్ లో భారీ సంబరాలు నిర్వహించింది. డప్పు లు వాయించి, టపాసులు పేల్చి , స్వీట్లు పంపిణీ చేసింది. ఇట్టి సంబరాల్లో పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ యావత్ దేశం మహారాష్ట్ర ఎన్నికల వైపు చూసిందని , ఉత్కంఠ పోరులో మరాఠా ప్రజలంతా మోడీ ఎన్డీఏ ప్రభుత్వం పైనే విశ్వాసముంచి ఘనవిజయాన్ని అందించినందుకు కరీంనగర్ బిజెపి జిల్లా శాఖ పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ కూటమి తప్పుడు ప్రచారాలు, కుల, మత రాజకీయాలను మహారాష్ట్ర ప్రజలు తిప్పి కొట్టారని , ఈ ఫలితాలు కాంగ్రెస్ కూటమికి చెంపపెట్టు లాంటివన్నారు. ముఖ్యంగా మారాట ప్రజలు కులగననను వ్యతిరేకించారని , ప్రధాని మోడీ ఇచ్చిన ఏక్ హై తో సేఫ్ హై నినాదాన్ని విజయవంతం చేశారని తెలిపారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ గ్రాఫ్ పడిపోయిందని, కేవలం ఉచిత పథకాలు, అడ్డగోలు హామీలతో ప్రజలను నమ్మించి మోసం చేసి తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్, కర్ణాటకలో మాత్రమే రాజ్యమేలుతుందన్నారు. అధికారం కోసం అడ్డగోలు హామీలు ఇచ్చి రాష్ట్రాలను దివాలా తీయిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. దేశవ్యాప్తంగా ఎన్డీఏ ప్రభుత్వ గ్రాఫ్ పెరిగిందని , ప్రజలంతా మోడీ ప్రభుత్వంపై విశ్వాసం నమ్మకంతో ఉన్నారని తెలిపారు. ఇట్టి సంబరాల్లో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకటరెడ్డి, కార్పొరేటర్లు పెద్దపెల్లి జితేందర్ , కొలగాని శ్రీనివాస్, పవన్ , బండ రమణారెడ్డి మీడియా కన్వీనర్ కటకం లోకేష్ , బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు దురిశెట్టి సంపత్ , సత్యనారాయణ రెడ్డి, ఏన్నం ప్రకాష్ , రాజిరెడ్డి , మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు చొప్పరి జయశ్రీ, బండారు గాయత్రి, శిల్ప వేదం, వరాల జ్యోతి , పుప్పాల రఘు, శ్రీనివాస్ , ప్రవీణ్ రెడ్డి, సుధాకర్, లడ్డు ముందడ, రాజు, శివానందం, మొండన్న తదితరులు పాల్గొన్నారు.

# మన ఊరు-మన కాంగ్రెస్ కార్యక్రమానికి శ్రీకారం:వొడితల ప్రణవ్

**- గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి.**


**- సమగ్ర కులగణన సర్వేను ప్రజలందరు ఉపయోగించుకోవాలి.**

**- గడప గడపకు కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను అందజేస్తా.**

**- సీఎంఆర్ఎఫ్ చెక్కులు నేరుగా లబ్ధిదారుల ఇంటికి పంపిణీ.**

( తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 23 )

గ్రామ సమస్యల పరిష్కారమే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని దాంట్లో భాగంగానే మన ఊరు-మన కాంగ్రెస్ కార్యక్రమం ద్వారా ప్రజల్లోకి వెళ్తున్నామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు.శనివారం రోజున వీణవంక మండలంలోని పలు గ్రామాల్లో తొమ్మిది లక్షల 20వేల విలువ చేసే సిఎంఆర్ఎఫ్ చెక్కులను నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి అందజేశారు.పేద ప్రజలకు తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని,మన ఊరు మన కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా కార్యకర్తలకు,ప్రజలకు భరోసానిస్తూ గ్రామంలోని ప్రధాన సమస్యలను తెలుసుకుంటూ ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు.అలాగే సమగ్ర కులగనన ద్వారా రాబోయే కాలంలో ప్రజలకు మరిన్ని మంచి కార్యక్రమాలు తీసుకురావడానికి ఉపయోగపడుతుందని,ఈ సర్వే పట్ల అవగాహన లేని వ్యక్తులు సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని దీనిపై ఎలాంటి ఆందోళన చెదవలసిన అవసరం లేదని అన్నారు.వీణవంక మండలానికి సంబందించి ఇప్పటికే 78 లక్షల అభివృద్ధి నిధులు మంజూరుచేశామని,దానికి సంబందించి ప్రొసీడింగ్స్ కూడా వచ్చాయని రాబోయే కాలంలో మరిన్ని నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమములో కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# సోమేశ్వర స్వామి క్షేత్ర ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం.

మెదక్ జిల్లా తెలుగు వెలుగు శివంపేట ప్రతినిధి

గూడూరు ( గుడి ఊరు )గ్రామంలో శివంపేట (మొట్టమొదటి సర్పంచ్ )అయినటువంటి కీర్తిశేషులు శాస్త్రుల అనంతరామ శర్మ జ్ఞాపకార్థం పురాతన సనాతన దేవాలయం అయినటువంటి శ్రీ సోమేశ్వర స్వామి క్షేత్రం ముందు శిలా ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు, ఆదివారం, సోమవారం రెండు రోజులపాటు కన్నుల పండుగా ఉత్సవ కార్యక్రమాలు ఉంటాయని ఆలయ పూజారుల బృందం తెలిపారు. మండలంలోని ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయగలరని కోరుచున్నారు.






# చైతన్య కాలేజీలో కార్పొడియం వేడుకలు

**శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కాలేజీలో ఘనంగా నిర్వహించిన కార్పేడియం 2%ని%24 వేడుకలు.**

**తెలుగు వెలుగు ఖమ్మం నవంబర్ 23**

శ్రీ చైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ రీసెర్చ్ నందు కార్పేడియం 2%ని%24 వేడుకలు ఘనంగా నిర్వహించారు . దీనికి ముఖ్యఅతిథిగా హాజరైనటువంటి కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ మాట్లాడుతూ విద్యార్థులకు నేటి సమాజంలో సాంకేతిక నైపుణ్యాలతో పాటు సాంస్కృతిక, సామాజిక అంశాలపై అవగాహన చాలా ముఖ్యమని, అందుకు ఇలాంటి కార్పోడియం వేడుకలు దోహదపడతాయని తెలిపారు. కళాశాల డైరెక్టర్ శ్రీవిద్య మాట్లాడుతూ విద్యార్థికి విద్యతో పాటు కళాశాల పట్ల ఇంట్రెస్ట్ ని క్రియేట్ చేయటానికి మానసిక ఉల్లాసానికి దోహదపడేటటువంటి క్రీడా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థి అన్ని రంగాలుగా అభివృద్ధి చెందడానికి దోహదం పడుతుంది అని దానికి శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కాలేజీ తగిన ఏర్పాట్లు చేయడం జరిగింది అన్నారు. కళాశాల డైరెక్టర్ సాయి గీతిక మాట్లాడుతూ విద్యార్థులు కేవలం చదువులకే పరిమితం కాకుండా తమలో ఉన్నటువంటి కళాత్మక నైపుణ్యాలను ప్రదర్శించడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయని తద్వారా వారు మానసిక ఉత్తేజంతో వివిధ అంశాలపై సరైన రీతిలో శిక్షణ పొందడానికి అవకాశం లభిస్తుంది అన్నారు, దానికి అనుగుణంగా మూడు రోజులుగా కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మురళీకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులను అన్ని రకాలుగా సిద్ధం చేయడానికి ఇది సరైన వేదిక అని, విద్యార్థులు ఇలాంటి కార్యక్రమాలలో ఎంతో ఉత్సాహంగా పాల్గొని వారి యొక్క నైపుణ్యాలను ప్రదర్శించడానికి ఇదే సరైన సమయం అని తెలిపారు. కళాశాల అకాడమిక్ డీన్ డాక్టర్ సుదర్శన్ మాట్లాడుతూ విద్యార్థులు నిరంతర శ్రమ కేవలం విద్యనార్థించడంతో అనే కాకుండా మానసిక ఉల్లాస కార్యక్రమాలకు తగిన సమయాన్ని కేటాయించడం ద్వారా అనేక అధునాతన అంశాలపై తక్కువ సమయంలోనే జ్ఞానాన్ని పొందవచ్చునని



తెలిపారు. కళాశాల ప్లేసెమెంట్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్ కానుగంటి మాట్లాడుతూ మా కళాశాల నుంచి చదువు పూర్తి చేసుకొని వెళ్లే ప్రతి విద్యార్థి కి అత్యుత్తమ ప్లేసెమెంట్ మంచి వేతనం తో కూడినది ఇవ్వాలనే కృతనిచ్చయమ్ తో ఉన్నామని, దానికి తగినవిధంగా మొదటి సంవత్సరం నుంచే శిక్షణ ఇస్తున్నాము అని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల అకాడమిక్ డీన్ డాక్టర్ సుదర్శన్ రచించిన ఇంటర్నెట్ అఫ్ థింగ్, సైబర్ సెక్యూరిటీ , ఈ సి ఈ విభాగ అధిపతి డాక్టర్ రాజేష్ రచించిన సిగ్నల్స్ అండ్ సిస్టమ్స్ పలు పుస్తకాలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి . తదనంతరం వివిధ కార్యక్రమాల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానం జరిగింది . ఈ కార్యక్రమంలో కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వైశాలి,ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్, హెచ్ ఓ డి లు కృష్ణ ప్రసాద్, శ్రీ కుమార్ , హరి ప్రసాద్, చిరంజీవి , శ్రీ చైతన్య విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ డీన్ వర్మ , ఎజిఎం గోపాలకృష్ణ, జిఎం కృష్ణ, రీజనల్ ప్రిన్సిపల్ రత్నాకర్, ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.ప్రిన్సిపాల్

# ప్రియాంక గాంధీ గెలుపుపై స్పందించిన బీజేపీ అభ్యర్థి నవ్య హరిదాస్

**వయనాడ్ నుంచి 4 లక్షలకు పైగా మెజార్టీతో గెలిచిన ప్రియాంకగాంధీ**

**ప్రజలు అభివృద్ధి గురించి ఆలోచించి ఓటేస్తారని భావించానన్న నవ్య హరిదాస్**

**దురదృష్టవశాత్తూ బీజేపీ గెలవలేదన్న నవ్య హరిదాస్**

**తెలుగు వెలుగు ప్రతినిధి**

వయనాడ్ లోక్ సభ ఉప ఎన్నికల్లో దురదృష్టవశాత్తూ బీజేపీ గెలవలేదని ఆ పార్టీ అభ్యర్థి నవ్య హరిదాస్ అన్నారు. ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రియాంక గాంధీ సమీప సీపీఐ అభ్యర్థి సత్యన్ మొకేరిపై 4 లక్షలకు పైగా మెజార్టీతో గెలిచారు. ప్రియాంక గాంధీకి 6,17,942 ఓట్లు రాగా, సీపీఐ అభ్యర్థికి 2,09,906 ఓట్లు, బీజేపీ అభ్యర్థి నవ్య హరిదాస్‌కు 1,09,202 ఓట్లు వచ్చాయి. బీజేపీ అభ్యర్థి మూడో స్థానంలో నిలిచారు.వయనాడ్‌లో ఓటమిపై నవ్య హరిదాస్ స్పందించారు. అభివృద్ధి గురించి ఆలోచించి ప్రజలు ఓటేస్తారని తాము భావించామని, కానీ పోలింగ్ శాతం తక్కువగా నమోదైందన్నారు. తమను గెలిపిస్తే రానున్న ఐదేళ్లలో ఏం చేస్తామో చెప్పామన్నారు. కానీ బీజేపీ గెలవలేదన్నారు.వయనాడ్‌లో విద్య, వ్యవసాయ, మెడిసిన్... ఇలా అన్ని రంగాలు కూడా వెనుకబడ్డాయన్నారు. ఇక్కడ బీజేపీ అధికారంలో లేకపోవడంతో ఐదేళ్ల పాటు ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. ఇప్పుడు ప్రియాంకను గెలిపించినా ఆమె అప్పుడప్పుడు వస్తారని అభిప్రాయపడ్డారు.



# జార్ఖండ్ విజయంతో బీజేపీకి చెంపపెట్టు..

**రికార్డ్ విజయం సాధించిన ప్రియాంక గాంధీకి అభినందనలు..**

**కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండ్ర అంజయ్య..**

**కూసుమంచి, నవంబర్ 23:తెలుగు వెలుగు ప్రతినిధి**

జార్ఖండ్ రాష్ట్రంలో ఇండియా కూటమి ఘన విజయం బీజేపీ పార్టీకి చెంపపెట్టు లాంటిదని, దేశంలో మాకు తిరుగే లేదని, మొత్తం మాదే హవ్వా అని విర్రవీగుతున్న బీజేపీ పార్టీకీ జార?ండ్ రాష్ట్ర ప్రజలు సరైన బుద్ధి చెప్పారని, కాంగ్రెస్ పార్టీ కూసుమంచి మండలం నాయకులు పెండ్ర అంజయ్య అన్నారు. శనివారం జార్ఖండ్ తో పాటు మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన సంధర్భంగా జార?ండ్ రాష్ట్రంలో ఇండియా కూటమికి అక్కడి ప్రజలు మంచి విజయాన్ని అందించారని, జార?ండ్ ప్రజలందరికి కృతజ్ఞతలు తెలిపారు. మహారాష్ట్రలో బీజేపీ పార్టీ చెప్పిన మాయ మాటలను నమ్మి ఓట్లేశారని తెలిపారు. మోసపూరిత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన బీజేపీ తన వక్రబుద్ధిని మరోసారి చూపించిదన్నారు. ఈవీఎంలో మోసం జరిగినట్లుగా ప్రతి పక్షపార్టీల ఎంపీలు ఆరోపిస్తున్నారని, అందులో వాస్తవం లేకపోతే బీజేపీ ప్రభుత్వం నిరూపించుకోవాల్సి వస్తుందన్నారు. ప్రియాంక గెలుపు కాంగ్రెస్ యువతకు మలుపు..కేరళా రాష్ట్రం వయినాడ్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రియాంక గాంధీ అద్భుతమైన విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామని కాంగ్రెస్ నాయకులు పెండ్ర అంజయ్య సంతోషం వ్యక్తం చేశారు. వయినాడ్ ప్రజలు బీజేపీ పార్టీ మాయమాటలను నమ్మకుండా జూనియర్ ఇందిరమ్మ అని భావించే ప్రియాంకా గాంధీకి వయినాడ్ ప్రజలు రికార్డ్ విజయాన్ని అందించారని, కాంగ్రెస్ పార్టీ తరుపున వయినాడ్ ఓటర్లకు ధన్యవాదాలు తెలిపారు. 4లక్షల ఓట్లకు పైగా మెజారిటీతో గెలిచిన ప్రియాంక గాంధీ కి అంజయ్య అభినందనలు తెలిపారు. ఈ విజయం కాంగ్రెస్ భవిష్యత్ కు పునాది లాంటిదని, యువతకు మలుపు లాంటిదని అన్నారు. రాబోయే ఢీల్లి ఎన్నికలతో పాటు భవిష్యత్త్ లో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమి కచ్చితంగా విజయం సాధిస్తుందని, రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవ్వడం ఖాయమని జోస్యం చెప్పారు.



# మహారాష్ట్ర తదుపరి సీఎం ఎవరు?..

## ప్రస్తుత ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే ఆసక్తికర వ్యాఖ్యలు

**తదుపరి సీఎంని మహాయుతి కూటమి నిర్ణయిస్తుందన్న ఏక్‌నాథ్ షిండే**

**అఖండ విజయం అందించిన ఓటర్లకు ధన్యవాదాలు తెలిపిన సీఎం**

**ఎన్నికల ఫలితాల ద్వారా విపక్షాల ఆరోపణలకు సమాధానం ఇచ్చామని వ్యాఖ్య**

**తెలుగు వెలుగు ప్రతినిధి**



మహారాష్ట్ర ఎన్నికల్లో అఖండ విజయం దిశగా బీజేపీ సారధ్యంలోని మహాయుతి కూటమి దూసుకెళ్తోంది. ఎగ్జిట్ పోల్ అంచనాలకు అనుగుణంగా ఎన్నికల ఫలితాలు వెలువడుతుండడంతో ఎన్డీయే కూటమి మరోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమైంది. దీంతో ఎన్నికల ఫలితాలపై ప్రస్తుత సీఎం ఏక్‌నాథ్ షిండే తొలిసారి స్పందించారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అఖండ విజయం కట్టబెట్టిన ఓటర్లకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. గత రెండున్నరేళ్ల కాలంలో మహాయుతి ప్రభుత్వం చేపట్టిన పనులకు ప్రజలు ఆమోదం తెలిపారని ఆయన వ్యాఖ్యానించారు.“ఇది అఖండ విజయం. అందుకు కారణమైన మహారాష్ట్ర ఓటర్లకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. మహాయుతికి అఖండ మెజారిటీ లభిస్తుందని నేను ముందే చెప్పాను. అందుకు కారణమైన అక్కచెల్లెమ్మలు, రైతులు, సోదరులు, వృద్ధులు.. ఇలా సమాజంలోని అన్ని వర్గాలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గత రెండున్నరేళ్లలో మా ప్రభుత్వం చేసిన పనులను ప్రజలు ఆమోదించారు” అని మీడియాతో షిండే అన్నారు.ఇక మహారాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రి ఎవరు అని మీడియా ప్రశ్నించగా... రాష్ట్రానికి కాబోయే తర్వాతి సీఎం ఎవరనేది మహాయుతి కూటమి నిర్ణయిస్తుందని వ్యాఖ్యానించారు. గెలిచిన సీట్ల సంఖ్య ఆధారంగా ముఖ్యమంత్రి పదవిని కేటాయించడంపై ఎలాంటి చర్చ జరగలేదని ఆయన స్పష్టం చేశారు. “ముందుగా ఎన్నికల ఫలితాలు రానివ్వండి. ఆ తర్వాత మూడు పార్టీల నేతలం సమావేశమై చర్చించుకుంటాం. ప్రధాని మోదీ, జేపీ నడ్డా మార్గదర్శకత్వంతో సమష్టిగా చర్చిస్తాం. ఎన్నికల్లో మహాయుతిగా కలిసి పోరాడిన స్ఫూర్తితోనే ముఖ్యమంత్రి పదవిని నిర్ణయిస్తాం” అని షిండే స్పష్టం చేశారు. భవిష్యత్ కార్యాచరణను సమష్టిగా నిర్ణయిస్తామని ఆయన ఉద్ఘాటించారు.ఎన్నికల ఫలితాల్లో మహావికాస్ అఘాడీ వెనుకబడడంపై షిండే ఆసక్తికరంగా స్పందించారు. గత రెండున్నరేళ్లు తమ ప్రభుత్వంపై కేవలం ఆరోపణలతోనే గడిపారని, అయితే వారి ఆరోపణలపై తాము ప్రతిస్పందించలేదని, తాము చేసిన పని కారణంగా వెలువడిన ఫలితాలే తమ సమాధానం అని అన్నారు.

# ఘన విజయంతో ప్రియాంక పార్లమెంటులో అడుగుపెట్టబోతున్నారు: రేవంత్ రెడ్డి

**వయనాడ్ లో భారీ ఆధిక్యతలో ప్రియాంక**

**ఆమెకు వయనాడ్ ప్రజలు రికార్డు విజయాన్ని అందిస్తారన్న రేవంత్**

**గత ఎన్నికల్లో రాహుల్ కు 3.64 లక్షల ఓట్ల మెజార్టీ**

**తెలుగు వెలుగు ప్రతినిధి**

వయనాడ్ లోక్ సభ ఉప ఎన్నికల ఫలితాలలో కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంకాగాంధీ భారీ ఆధిక్యతతో దూసుకెళుతున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎక్స్ వేదికగా స్పందిస్తూ... వయనాడ్ ప్రజలు ఆమెకు రికార్డు స్థాయి విజయాన్ని అందిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఘన విజయంతో ప్రియాంకాగాంధీ పార్లమెంటులో అడుగుపెట్టబోతున్నారని చెప్పారు. వయనాడ్ లో గత ఎన్నికల్లో రాహుల్ గాంధీకి 3.64 లక్షల ఓట్ల మెజార్టీ వచ్చింది. ఈ మెజార్టీని ప్రియాంక బ్రేక్ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.



# పోలీస్ కమీషనరేట్ లో 'మాబ్ ఆపరేషన్' మాక్ డ్రిల్ ప్రాక్టీస్

**శాంతిభద్రతలను పరిరక్షించటమే మాబ్ ఆపరేషన్ డ్రిల్ ముఖ్య లక్ష్యం.**

**రామగుండం తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

అక్రమంగా గుమ్మిగుడిన జన సమూహాలను కంట్రోల్ చేయుటకు, అవాంఛనీయ సంఘటనలు పోలీసుల దృష్టికి వచ్చినప్పుడు, (144) 163 %దీచీూ% సెక్షన్ అమల్లో ఉన్న సందర్భంలో ప్రజల శాంతి భద్రతల నేపథ్యంలో పోలీసులు ఏ విధంగా స్పందించాలి, అక్రమ జన సమూహాలను ఏ విధంగా చెదరగొట్టాలి అనే వ్యూహంలో భాగంగా రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ , ఐజి ఆదేశాల మేరకు రామగుండము పోలీస్ కమీషనరేట్ పరేడ్ గ్రౌండ్ లో ఎఆర్ ఎసిపి సుందర్ ఆధ్వర్యంలో గోదావరిఖని, పెద్దపల్లి సబ్ డివిజన్ సివిల్, ఎఆర్ పోలీసులకు మాబ్ ఆపరేషన్-మాక్ డ్రిల్ ప్రాక్టీస్ నిర్వహించారు.ప్రజల, ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేస్తూ విధ్వంసానికి పాల్పడుతున్న సందర్భాల్లో సమయస్ఫూర్తితో వ్యవహరిస్తూ, జన సమూహాలను నియంత్రించి శాంతిభద్రతలను ఎలా నియంత్రించాలన్న వాటిపై మాబ్ ఆపరేషన్ మాక్ డ్రిల్ ప్రాక్టీస్ ముఖ్య ఉద్దేశాన్ని సిబ్బందికి ఏసీపీ వివరించారు.మాబ్ ఆపరేషన్ డ్రిల్ లో ఓ వైపు ప్లకార్డులు చేతపట్టిన ఆందోళనకారులు, అల్లరి మూకలు మరోవైపు వారిని ఎదుర్కొనేందుకు సిద్ధమైన పోలీసులు జన సమూహాలను కంట్రోల్ చేసేందుకు మొదటగా హెచ్చరికలు వినకపోతే మెజిస్ట్రేట్ అనుమతి, ఉన్నతాధికారుల అనుమతితో భాష్పవాయువు ప్రయోగించడం, ఆ తర్వాత ఫైర్ డిపార్ట్మెంట్ వారితో వాటర్ కెనాన్ వారిపై ప్రయోగించడం, ఉద్రిక్త పరిస్థితుల్లో తనను తాను రక్షించుకుంటూ లాఠీ ఛార్జ్ చేపట్టడం, ప్లాస్టిక్ పెల్లెట్స్ ఫైరింగ్ చేయడం అప్పటికీ పరిస్థితి అదుపులోకి రాకపోతే ఫైరింగ్ చేయడం వంటివి ఆర్ఐ దామోదర్, మల్లేశం, సంపత్ లు అర్మ్డ్ సిబ్బంది డెమో ప్రదర్శన చేపించి తరువాత గోదావరిఖని, పెద్దపల్లి సబ్ డివిజన్ సివిల్ సిబ్బందితో ప్రాక్టీస్ చేపించడం జరిగింది. మాబ్ ఆపరేషన్ మాక్ డ్రిల్ ముఖ్య ఉద్దేశం శాంతి భద్రతలకు విఘాతం కలిగినప్పుడు, ఘర్షణలు తలెత్తినప్పుడు శాంతిభద్రతలను పరిరక్షించడానికి పోలీస్ శాఖ ఎలా వ్యవహరిస్తుంది? ఘర్షణలకు పాల్పడిన వారిపై ఏవిధంగా చర్యలు తీసుకుంటారు? అనే దాని గురించి అవగాహన కల్పించేందుకు మాక్ డ్రిల్ నిర్వహించినట్లు చెప్పారు.ఈ కార్యక్రమం లో ఏ ఆర్ ఏసీపీ సుందర్ రావు, గోదావరిఖని 2 టౌన్ సీఐ ప్రసాద్ రావు, గోదావరిఖని 2 టౌన్ ఇన్స్పెక్టర్, ఆర్ఐ లు దామోదర్, మల్లేశం, సంపత్, గోదావరిఖని సబ్ డివిజన్ ఎస్ఐ లు, పెద్దపల్లి సబ్ డివిజన్ ఎస్ఐ లు, ఆర్ఎస్ఐ లు అనిల్, పోచలింగం, ఏ ఆర్, సివిల్ సిబ్బంది పాల్గొన్నారు.





# బీఆర్ఎస్ ప్రచారానికి ఇది చెంప పెట్టు' అంటూ కాంగ్రెస్ ట్వీట్

**కాంగ్రెస్ పాలనలో రియల్ ఎస్టేట్ పడిపోయిందన్న ప్రచారంపై స్పందన**

**అన్ రాక్ విశ్లేషణకు సంబంధించిన రిపోర్ట్ ను పోస్ట్ చేసిన టీ కాంగ్రెస్**

**బీఆర్ఎస్ దుర్నీతికి ఇదే నిదర్శనమంటూ మండిపాటు**

**తెలుగు వెలుగు ప్రతినిధి**

కాంగ్రెస్ పార్టీ పాలనలో హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ రంగం కుదేలు అంటూ బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోందంటూ అధికార పార్టీ మండిపడింది. రాష్ట్రంలో.. ముఖ్యంగా రాజధాని హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ రంగం గణనీయంగా పురోభివృద్ధి సాధించిందని పేర్కొంది. తాజాగా ప్రముఖ స్థిరాస్తి కన్సల్టెన్సీ అన్ రాక్ వెలువరించిన రిపోర్టే దీనికి నిదర్శనమని, అదేవిధంగా బీఆర్ఎస్ దుర్నీతికి కూడా ఇదే నిదర్శనమని చెప్పింది. ఈమేరకు తెలంగాణ అధికార పార్టీ శనివారం ట్వీట్ చేసింది. అన్ రాక్ కంపెనీ విశ్లేషణలకు సంబంధించిన పేపర్ క్లిప్పింగ్ లను జతచేస్తూ ఈ వ్యాఖ్యలు చేసింది.బీఆర్ఎస్ అధికారంలో ఉన్న 2023-2024 ఏడాది ప్రథమార్థంతో పోలిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత 2024-2025 మొదటి ఆరు నెలల్లో ఇళ్ల ధరలు 37% పెరిగాయని అన్ రాక్ విశ్లేషించించిందని కాంగ్రెస్ తెలిపింది. హైదరాబాద్ రియల్ ఎస్టేట్ పడిపోయిందని బీఆర్ఎస్ కాలకేయులు చేస్తున్న ప్రచారానికి అన్ రాక్ నివేదిక చెంపపెట్టు అని ఘాటుగా విమర్శించింది. గడచిన ఆరు నెలల్లో దేశంలోని ఏడు ప్రధాన నగరాల్లో హైదరాబాద్ నగర స్థిరాస్తి మార్కెట్ బలమైన వృద్ధిని కనబరిచిందని అన్ రాక్ పేర్కొనట్లు తెలిపింది. రాజకీయ ఈర్ష్యతో రాష్ట్ర ప్రయోజనాలను పణంగా పెట్టడం బీఆర్ఎస్ దుర్నీతికి నిదర్శనం అని తెలంగాణ కాంగ్రెస్ మండిపడింది.




# రోడ్డు పై మట్టి కుప్పలు వేసి రోజులు గడుస్తున్నా పట్టించు కొని అధికారులు.

**సంగారెడ్డి జిల్లాతెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

రోడ్డు పై మట్టి కుప్పలు వేసి రోజులు గడుస్తున్నా పట్టించు కొని అధికారులు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం తో ఇబ్బందులు పడుతున్న వాహన దారులు. సంగారెడ్డి పట్టణం లోని మల్కాపూర్ రాజంపేట రోడ్డు ఇందిరా కాలనీ వద్ద రోడ్డు కు ఇరువైపులా గుంతలు పుడ్చడానికి మట్టి వేసి రోజులు గడుస్తున్నా. అధికారుల పర్యవేక్షణ లోపం కారణం తో సంబంధిత కాంట్రాక్టర్ నిర్లక్ష్యం గా వ్యవవారిస్తున్నాడు. రోడ్డు పై వేసిన మట్టికరణంగా రోడ్డు పై రాకపోకలు చేసే వాహనాలకు ప్రయాణికులకు ఇబ్బందిగా మరి ప్రమాదం జరిగితే ఎవరిబాధ్యత అని స్థానికులు అధికారుల తీరు పై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు వెంటనే ఉన్నత అధికారులు స్పందించి రాజంపేట రోడ్డు పై వేసిన మట్టిని రోడ్డుకు ఇరువైపులా పూడ్చిలా సంబందించిన అధికారులకు ఆదేశించాలని స్థానికులు కోరుతున్నారు.



## సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన వోడితల ప్రణవ్ ఎవరు..?

# ప్రజా ప్రతినిదా..? ప్రభుత్వ ప్రతినిదా..?

ప్రణవ్ కు ఏ ప్రోటోకాల్ ప్రకారం పోలీసు భద్రత, బందోబస్తు కల్పించారు...?

అసలు ఆయన సిఎంఆర్ ఫ్ చెక్కులు ఎలా పంపిణీ చేస్తారు..?

చెక్కులు ప్రభుత్వానివా.. లేక కాంగ్రెస్ పార్టీ వా..?

బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి....

( తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 23 )




హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ నేత వోడితల ప్రవీణ్ కుమార్ సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేయడాన్ని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తీవ్రంగా తప్పు పట్టారు. శనివారం రోజున ఆయన మాట్లాడుతూ సీఎంఆర్ ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన వోడితల ప్రణవ్ అసలు ఆయన ఎవరని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల్లో గెలిచిన ప్రజాప్రతినిదా లేక కాంగ్రెస్ ప్రభుత్వం నామినేట్ చేసిన వ్యక్తా..? అనే విషయం తెలియడం లేదని, . ఎందుకంటే వీణవంకలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ సందర్భంగా ఏ ప్రోటోకాల్ ప్రకారం ప్రణవ్ కు పోలీస్ ఎస్కార్ట్ , బందోబస్తు కల్పించిందనే విషయం ప్రజలకు అర్థం కావడం లేదన్నారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులు ప్రభుత్వానివా లేక , కాంగ్రెస్ పార్టీ వా అనే విషయాన్ని ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యక్తులు వాళ్ల ప్రభుత్వం అధికారంలో ఉందని , అధికారులను చెప్పు చేతుల్లో పెట్టుకొని ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారని దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ప్రభుత్వ అధికారులు పార్టీ వ్యక్తుల కోసం పనిచేయడంపై ఆత్మ విమర్శన చేసుకోవాలన్నారు . ఎలాంటి అర్హత లేకుండా ప్రభుత్వ సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన వోడితల ప్రణవ్ పై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేస్తామని గంగాడి కృష్ణారెడ్డి ఈ సందర్భంగా చెప్పారు. ఈ కార్యక్రమం లో వీణవంక మండల బీజేపీ అధ్యక్షులు ఆదిరెడ్డి, జిల్లా కార్యదర్శి నర్సింహారాజు, బీజేపీ సీనియర్ నాయకులు పెద్ది మల్లారెడ్డి, ముత్యాలరవీందర్, ఐ టి సెల్ కన్వీనర్ వినోద్,ఎనగంటి శ్రీనివాస్, మంతెన శ్రీనివాస్, శివరాత్రి శంకర్,నవీన్, హరీష్, శివ, సదానందం తదితరులు పాల్గొన్నారు..

# మనమేంతో మనకంతా రిజర్వేషన్లు దక్కాల్సిందే

-బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్

( తెలుగు వెలుగు ప్రతినిధి నవంబర్ 23)



మనమేంతో మనకంతా రిజర్వేషన్లు దక్కాల్సిందేనని..వందేళ్ళ తర్వాత రాష్ట్రంలో కులగణన జరుగుతుందని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ అన్నారు. శనివారం ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. బీసీల ముద్దుబిడ్డ మహేష్ కుమార్ గౌడ్ పీసీసీ అధ్యక్షులుగా కావడంతోనే తెలంగాణ రాష్ట్రంలో బీసీ కులగణన సాధ్యమవుతుందన్నారు. మహేష్ కుమార్ గౌడ్ ను బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు కలిసి కులగణన కోసం విన్నవించుకున్నామని, ఎప్పుడో వందేళ్ల కిందట 1931లో బ్రిటిష్ వారు జరిపిన కులగణనలో మనం 54 శాతం ఉన్నామని తేలిందని, అప్పుడు కేవలం 30 నుంచి 40 కులాలే మన బీసీల లిస్టులో ఉన్నాయని, ఇప్పుడు దాదాపు 180 కులాలున్నాయన్నారు. ఇప్పుడు మనం దాదాపు 60 శాతం ఉంటామని, మనమెంతో మనకంతా వాటా దక్కాల్సిందేనన్నారు. బీసీ కులగణన జరిగితేనే మన రిజర్వేషన్లకు రాజ్యాంగబద్ధత వస్తుందన్నారు.

## సంగారెడ్డి సెంట్రల్ జైలు కంది నందు జిల్లా న్యాయ సేవ్షాధికార సంస్థ కార్యదర్శి సందర్శన.

౹౹సంగారెడ్డి జిల్లా ప్రతినిధి

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ హైదరాబాద్ వారి ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి గారి సుచనలతో జిల్లా న్యాయ సేవ్షాధికార సంస్థ కార్యదర్శి శ్రీ.బి.రమేష్ గారు సెంట్రల్ జైలు కంది నందు తనిఖీ నిర్వహించడం జరిగింది.ఈ తనిఖీ నందు న్యాయమూర్తి సెంట్రల్ జైలు నందు ఉన్న బెరక్లూ, గదులు, వంట గది, మరియు బాత్రూంలు జైలు ఆవరణ మొత్తం తిరిగి పరిశీలించి ఖైదీలను జైలులో ఉన్న సదుపాయాలను, భోజనం గూర్చి అడిగి తెలుసుకున్నారు అన్ని ఖైదీలు బెరక్లూ క్షున్నంగా పరిశీలించి వారికీ కావాల్సిన అవసరాలు, సదుపాయాలు అన్ని అందించేలా చూడాలని జైలు సూపరింటెండెంట్ గారికి తెలియజేసారు. మరియు వారికీ ఖైదీలతో వారికీ సమయానికి బైల్స్, ములాఖత్ అందుతున్నాయ, కేసులు పరిష్కరించేందుకు న్యాయ సేవలు పొందేందుకు ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని ఖైదీలకు తెలియపరిచారు.మరియు ఖైదీలకు పెడుతున్న భోజనం రుచి చూడడం జరిగినది ఖైదీల కోసం వన్డే కూరగాయలు, బియ్యం, ఉన్న రూమ్ ని కూడా తనిఖీ చేయడం జరిగింది. జైల్లో ఉన్న లీగల్ ఎయిడ్ క్లినిక్ కూడా పరిశీలించడం జరిగింది.ఈ తనిఖీ నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.రమేష్ గారు , జైలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







# ఓటరు నమోదు కు గడువు పెంపు.

- నవంబర్ 23 నుండి డిసెంబర్ 09 వరకు అవకాశం..
- ప్రతి పట్టభద్రుడు ఈ అవకాశన్ని సద్వినియోగం చేసుకోవాలి.
- ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి..

(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 23)

ఉమ్మడి కరీంనగర్,నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ జిల్లాల పరిధిలోని ఓటు నమోదు చేసుకొనిమరియు , వివిధ కారణాలతో తిరస్కరణ కు గురైన పట్టభద్రులకు ఎన్నికల కమీషన్ మరో అవకాశం కల్పించిందని..ప్రతి ఒక్క పట్టభద్రుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.. కరీంనగర్ పట్టణంలో లో పలువురు పట్టభద్రులను కలసి రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మద్దతు తెలుపాలని కోరారు.. అనంతరం అయ్యప్ప దీక్ష పరులకు అన్నదానం (బీక్ష కార్యక్రమం )లో పాల్గొన్నారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ప్రతి పట్టభద్రుడు అల్ఫోర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మిస్డ్ కాల్ క్యాంపియన్ అవకాశాన్ని ఉపయోగించుకొని ఓటరు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.. తాము కేటాయించిన నంబర్ 9240021444 కు మిస్డ్ కాల్ చేసినట్లయితే తమ సిబ్బంది అందుబాటులోకి వచ్చి ఓటు నమోదుకు సహకరిస్తారని వెల్లడించారు.. ఓటరు నమోదుకుఒక కలర్ ఫోటో తో పాటు , ఆన్ లైన్ ఒరిజినల్ డిగ్రీ మెమోను అప్ లోడ్ చెయ్యాలని పేర్కొన్నారు..గడువు పొడిగించిన రాష్ట్ర ఎన్నికల కమీషన్ కు ధన్యవాదములు తెలుపారు..రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రంథాలయాలల్లో ప్రభుత్వం తరుపున ఉచితంగా మధ్యాహ్నం భోజనం తో పాటు,, మహిళలకు, పురుషులకు వేర్వేరు రీడింగ్ రూమ్ లు ఏర్పాటు చేసే విధంగా తన మేనిఫెస్టో లో పెట్టు కున్నట్లు వెల్లడించారు..ఓటు నమోదు చేసుకొని వారి కోసం నవంబర్ 23 నుండి డిసెంబర్ 9 వరకు ఎన్నికల కమిషన్ మరో అవకాశం కల్పించిందని . ప్రతి ఒక్కరూ తమ ఓటు నమోదు చేసుకొని రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.. .తెలంగాణ విద్యారంగంలో అల్ఫోర్స్ సంస్థలను స్థాపించి .. క్రమశిక్షణ విలువలతో కూడిన విద్యను అందిస్తూ లక్షలాది మంది విద్యార్థులను డాక్టర్లుగా, ఇంజనీర్లుగా,,భావి భారత పౌరులుగా తీర్చిదిద్ధి..తనకంటూ ఒక బ్రాండ్ ఇమేజ్ ను దక్కించుకున్నామని స్పష్టం చేసారు... గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు విద్యారంగ సమస్యలపై అవగాహన ఉన్న తనను మొదటి ప్రాధాన్యత ఓటుతో భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు..రాష్ట్రంలోని ప్రైవేటు డిగ్రీ, పీజీ కాలేజీల యాజమాన్యాలకు ఫీజు రియంబర్స్ మెంట్ చేతికి అందకపోవడంతో ఆర్థిక ఇబ్బందుల్లో కూరకపోయారని వారి సమస్య పరిష్కారం కోసం ప్రత్యేక చొరవ తీసుకుంటానని నరేందర్ రెడ్డి ప్రకటించారు. డిగ్రీ, పీజీ కాలేజీల నిర్వాహకుల పరిస్థితిని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఫీజు రియంబర్స్ మెంటు బకాయిలు వీలైనంత త్వరగా మంజూరు చేసేందుకు తనవంతు బాధ్యతగా తీసుకుంటానన్నారు. బకాయిల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా సానుకూలంగా స్పందిస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగుల సమస్యలను లేవనెత్తి పట్టభద్రుల గొంతుకనవుతానని వెల్లడించారు.. నిరుద్యోగుల అండగా ఉంటానని పెద్దల సభలో చట్టాల రూపకల్పనలో ముందుంటానని... నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రథమ కర్తవ్యం కృషి చేస్తానని అన్నారు..నిరుద్యోగుల సమస్యల



పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానని అన్నారు.తెలంగాణా లో ప్రైవేటు ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిం చేలా చొర వ చూపుతామని, వివిధ రంగాల్లో పనిచేస్తున్న గెస్ట్ ఫ్యాకల్టీల సమస్యలను సిఎం రేవంత్రెడ్డి దృష్టికి తీసు కెళ్లినట్లు ఆయన తెలిపారు. ఇటీవలి కాలంలోనియామక నా మైన ఉద్యోగులు కోరుకుంటున్న %ూూా% పథకానికి కార్యాచరణ రూపొందించేలా కృషి చేస్తానని తెలిపారు..విద్యారంగ సమస్యల పరిష్కారంతో పాటు నిరుద్యోగుల సమస్యల పరిష్కారం చేయాలనే ధృడసంకల్పంతో ఎ మ్మె ల్సీగా పోటీ చేస్తున్నట్లు, వచ్చే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తన ను ఆశీర్వదించి అవకాశం కల్పించాలని ఆయన కోరారు.

# డబ్బులు అందజేతా

:-మార్పల్లి తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి :-

సై బర్ క్రైమ్ లో మోసపోయినటువంటి మొగిలి గుండ్లకు చెందిన మల్లేశం కి తను పోగొట్టుకున్నటువంటి 10000 రూపాయలు తిరిగి ఇప్పించారు మొగిలిగుండ్లకు చెందినటువంటి మల్లేశం గత మార్చి నెలలో అనుకోకుండా ఒక అకౌంట్ కి డబ్బులు కొట్టబోయి మరియొక అకౌంట్ కి 10000 డబ్బులు కొట్టినందున అతను వెంటనే 1930 నెంబర్ కి కాల్ చేసి ఇలా పొరపాటున ఒక నెంబర్ కొట్టపోయి. ఒక నెంబరుకు కొట్టిన కొట్టాను అని చెప్పగా సైబర్ క్రైమ్ వాళ్ళు వెంటనే అకౌంటును హోల్డ్ చేశారు వెంటనే మర్పల్లి పోలీస్ స్టేషన్ కి చెందినఎస్సై సురేష్ సూచనల మేరకు సైబర్ క్రైమ్ కు చెందినటువంటి కానిస్టేబుల్ నరేష్ ఇన్వెస్టిగేషన్ చేసి మల్లేశం కి తన డబ్బులు తనకు అందజేశారు




# ఖబడ్దార్ కౌశిక్ రెడ్డి...! వోడితల ప్రణవ్.

- దళితులను మోసం చేసిందే బిఆర్ఎస్ పార్టీ.
- దళిత బంధు ఆగిపోవడానికి కారణం కౌశిక్ రెడ్డి, బీఆర్ఎస్.పార్టీ
- గ్రామాలకు వెళితే ఆదరిస్తున్నారు తప్ప అడ్డుకోవడం లేదు

( తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 23 )

దళిత బంధు విషయంలో పూటకో మాట మాట్లాడే కౌశిక్ రెడ్డి ముందు తాను సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేస్తున్న అధికారులు జరి చేసిన ఉత్తర్వుల కాపీని మరో సారి చదవమని హితవు పలికారు. హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.వీణవంక మండలం బొంతుపల్లి గ్రామములో వోడితల ప్రణవ్ మీడియాతో మాట్లాడుతూ చదువురాని వ్యక్తి చేసే పనులు అన్ని ఇలాగే ఉంటాయని ఎమ్మెల్యే చెప్తున్నట్టుగా ఆ కాపీ లో దళిత బంధు ఇవ్వమని,ఆపమని ఎక్కడాలేదని అందుకు సంబంధించిన డబ్బులకు వడ్డీ పడే విషయంలో సైబర్ క్రైమ్ నేరగాళ్లు దోచుకునే అవకాశం ఉన్నందున అలాంటి సైబర్ క్రైమ్ బారిన పడకుండా ఉండేందుకు ప్రభుత్వం అకౌంట్ లను పరిశీలించి స్టేటస్ కో మెయింటెన్ చేయమని మాత్రమే చెప్పారని తెలిపారు.రాజకీయ పబ్బం గడుపుకోవడానికి జూన్ లో వచ్చిన లెటర్ ను ఇప్పుడు వైరల్ చేస్తూ దళితులను తప్పుదోవ పట్టిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ నాయకులను కాదు ముందు కౌశిక్ రెడ్డిని హుజురాబాద్ నుంచి బహిష్కరించాలని,అసలు హుజరాబాద్ లో దళిత బంధు ఆగిపోవడానికి ప్రధానకారణం కౌశిక్ రెడ్డి అని మరోసారి తెలిపారు.బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇవ్వనందుకు,దళితబంధు ఇవ్వనందుకు,కొత్త రేషన్ కార్డులు ఇవ్వనందుకు,దళితులకు మూడెకరాల భూమి ఇవ్వనందుకు,నిరుద్యోగులకు ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వనందుకు గ్రామాల్లో తిరగనియ్యద్దని అన్నారు.ప్రజల విశ్వాసాన్ని కోల్పోయి అధికారం పోయి,పార్లమెంట్ ఎన్నికల్లో గుండుసున్న వచ్చినా మారడం లేదని అన్నారు.మరొకసారి కాంగ్రెస్ పార్టీ నాయకులపై,కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోబమని హెచ్చరించారు.




## సంగారెడ్డి సెంట్రల్ జైలు కంది నందు జిల్లా న్యాయ సేవ్షాధికార సంస్థ కార్యదర్శి సందర్శన.

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి



జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ హైదరాబాద్ వారి ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి సుచనలతో జిల్లా న్యాయ సేవ్షాధికార సంస్థ కార్యదర్శి బి.రమేష్ సెంట్రల్ జైలు కంది నందు తనిఖీ నిర్వహించడం జరిగింది.ఈ తనిఖీ నందు న్యాయమూర్తి సెంట్రల్ జైలు నందు ఉన్న బెరక్లూ, గదులు, వంట గది, మరియు బాత్రూంలు జైలు ఆవరణ మొత్తం తిరిగి పరిశీలించి ఖైదీలను జైలులో ఉన్న సదుపాయాలను, భోజనం గూర్చి అడిగి తెలుసుకున్నారు అన్ని ఖైదీలు బెరక్లూ క్షున్నంగా పరిశీలించి వారికీ కావాల్సిన అవసరాలు, సదుపాయాలు అన్ని అందించేలా చూడాలని జైలు సూపరింటెండెంట్ కి తెలియజేసారు. మరియు వారికీ ఖైదీలతో వారికీ సమయానికి బైల్స్, ములాఖత్ అందుతున్నాయ, కేసులు పరిష్కరించేందుకు న్యాయ సేవలు పొందేందుకు ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని ఖైదీలకు తెలియపరిచారు. మరియు ఖైదీలకు పెడుతున్న భోజనం రుచి చూడడం జరిగినది ఖైదీల కోసం వన్డే కూరగాయలు, బియ్యం, ఉన్న రూమ్ ని కూడా తనిఖీ చేయడం జరిగింది. జైల్లో ఉన్న లీగల్ ఎయిడ్ క్లినిక్ కూడా పరిశీలించడం జరిగింది.ఈ తనిఖీ నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.రమేష్ , జైలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని పరిశీలించిన రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి.

సంగారెడ్డి, అందోల్ ఆర్డిఓ కార్యాలయాలు తనిఖీ.

ప్రత్యేక ఓటర్ నమోదు పరిశీలన.

సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి

సంగారెడ్డి కలెక్టరేట్లో రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులతో సమావేశం.పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నూతన ఓటర్ నమోదు, ఎమ్మెల్సీ ఓటర్ నమోదు వివరాలు ఎన్నికల కమిషనర్ కు తెలిపిన కలెక్టర్ క్రాంతి వల్లూరు.రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి శనివారం జిల్లాలో జరుగుతున్న ప్రత్యేక ఓటర్ నమోదు క్యాంపెనింగ్ లను జిల్లాలోని సంగారెడ్డి, ఆందోల్ నియోజకవర్గాలలో పర్యటించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి, ఆందోల్ ఆర్డీవో కార్యాలయాలను సందర్శించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి , అందోల్ ఆర్డిఓ కార్యాలయాలలో నూతన ఓటరు పరిశీలించారు. ఆన్లైన్ వేగవంతంగా చేయాలని సిబ్బందిని ఆదేశించారు. సంగారెడ్డి తార డిగ్రీ కళాశాల లో జరుగుతున్న ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక బిఎల్ఓ లతో మాట్లాడి ఫారం 6, 7, 8 ఆన్లైన్, సాధారణ దరఖాస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సంగారెడ్డి లోని స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరిచిన ఈవీఎంలను పరిశీలించారు. అనంతరం సంగారెడ్డి సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులతో సమావేశం అయ్యారు. జిల్లాలో ఎస్ ఎస్ ఆర్ 2025 ఓటరు నమోదు వివరాలు, ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లు, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ నమోదు వివరాలు తదితర అంశాలను జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎన్నికల ప్రధాన అధికారికి వివరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు జిల్లాలోని ఆర్డీవోలు పాల్గొన్నారు.





# కస్టమ్స్ డిపార్ట్మెంట్ పేరుతో డబ్బులు దోచుకున్న సైబర్ నేరస్తుడు.

## అదుపులోకి తీసుకున్న కరీంనగర్ సైబర్ క్రైమ్ పోలీసులు...

**( తెలుగు వెలుగు కరీంనగర్ బ్యూరో నవంబర్ 23)**

కరీంనగర్ జిల్లాలో నివసిస్తున్న బాధితురాలికి కస్టమ్స్ డిపార్ట్మెంట్ పేరుతో ఫోన్ ఫోన్ వచ్చింది. మీ పేరుపైన ఇందిరాగాంధీ ఎయిర్పోర్టులో పార్సల్ వచ్చిందని. అందులో చాలా రకాల బ్యాంక్ ఎటిఎం కార్డ్స్ , డ్రగ్స్ పాస్పోర్ట్స్ దొరికాయి. మీరు వెంటనే ఢిల్లీ పోలీసులతో మాట్లాడాల్సిందిగా వారు కాన్ఫరెన్స్ కాల్ లో ఢిల్లీ పోలీస్ వారిని తీసుకొని వచ్చారు..బాధితురాలు వారి మాటలను నమ్మి వారికి,వారు చెప్పిన బ్యాంక్ అకౌంట్లో రెండు దఫాలుగా దాదాపు ఇరవై ఒక్కటి లక్షల ఎనబై వేల రూపాయలను పంపించారు...నేరస్తులకు డబ్బులు పంపించే సమయంలో మోసం చేస్తున్నారని గుర్తించలేకపోయానని, ఆ తర్వాత తాను మోసపోయానని గుర్తించి వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్లైన్ సెంటర్ 1930 కు కాల్ చేసి ఫిర్యాదు చేయడంతో..సైబర్ క్రైమ్ కు పిటిషన్ రాగానే కరీంనగర్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ గా విధులు నిర్వహిస్తున్నటువంటి డిఎస్పి నర్సింహారెడ్డి వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి విచారణ ప్రారంభించారు...కేసు విచారించే సమయంలో నేరస్తుడు ఒరిస్సా రాష్ట్రానికి సంబంధించిన బ్యాంక్ అకౌంట్లలో డబ్బులను ట్రాన్స్ఫర్ చేశారని గుర్తించారు...డీఎస్పీ నరసింహారెడ్డి ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ సబ్ ఇన్స్పెక్టర్ వంశీకృష్ణ,సిబ్బందితో కలిసి ఒరిస్సా రాష్ట్రంలోని భువనేశ్వర్ జిల్లాలో తలదాచుకున్న సదాన్ను శేఖర్ మహంతి, ని పట్టుకోని కరీంనగర్ కు తీసుకొని వచ్చి రిమాండ్ కు తరలించారు...నేరస్తుడిని పట్టుకొని విచారించగా వారు భువనేశ్వర్ లో వ్యాపారం చేస్తునట్లు నటించి పంజాబ్ నేషనల్ బ్యాంకు నుంచి "ఆర్పలే అప్లినెన్స్ ప్రైవేట్ లిమిటెడ్" పేరు పైన బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేశాడు. ఈ బ్యాంక్ అకౌంట్ కు తన అన్న సర్వేశ్వర్ మహంతి, తో కలిసి బ్యాంక్ అకౌంట్ ను ఓపెన్ చేశారని తెలిపాడు.బాధితులకు పంజాబ్ నేషనల్ బ్యాంక్ అకౌంట్ నంబర్ చెప్పడం ద్వారా వారు డబ్బులను పంజాబ్ నేషనల్ బ్యాంక్ అకౌంట్ కు పంపించేవారని విచారణలో తెలిపారు.ప్రస్తుతం ఇతని అన్న అయినటువంటి సర్వేశ్వర మహంతి ఢిల్లీ పోలీసు లో ఆధీనంలో ఉన్నాడని, ఢిల్లీ రాష్ట్రంలో కూడా కేసులు ఉండటం వల్ల వారు రిమాండ్ నిమిత్తం తీసుకుని పోయారని పోలీసులకు దొరకకుండా



ఉండేందుకు సుదాన్ను శేఖర్ తన యొక్క స్వస్థలంలో ఉండకుండా రకరకాల ప్రాంతాలకు వెళ్తున్నాడని విచారణలో వెల్లడించాడు..వీరు నేరం చేయడానికి ఉపయోగించినటువంటి పంజాబ్ నేషనల్ బ్యాంక్ అకౌంట్ పైన దాదాపు 24 కేసులు ఉన్నాయని,తెలంగాణ రాష్ట్రంలో మూడు జిల్లాలలో అదేవిధంగా ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ ,తమిళనాడు, బీహార్,హర్యానా, కర్ణాటక మరియు మహారాష్ట్రలో కూడా వీరి పైన కేసులు ఉన్నాయని పోలీస్ అధికారులు తెలిపారు..నేరస్థుడిని చాకచక్యంగా పట్టుకున్న సిబ్బందిని సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ షికాగోయల్, కరీంనగర్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఏస్హెచ్ఓ డిఎస్పి నర్సింహారెడ్డి అభినందించారు..

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కస్టమ్స్ పేరుతో, ట్రై పేరుతో వస్తున్నటువంటి ఫోన్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉంటూ వారికి ఎలాంటి సమాచారాన్ని పంపివ్వకూడదని గుర్తు తెలియనటువంటి అప్లికేషన్ ఫైల్స్ ను డౌన్లోడ్ చేయొద్దని వాటిపైన క్లిక్ చేయవద్దని పోలీసు అధికారులు సూచనలు జారీ చేసారు..

# హైమాక్స్ లైట్లు ప్రారంభించిన వైస్ చైర్మన్ చింతా గోపాల్

**( తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట )**

రాజ్యసభ సభ్యుడు సంతోష్ రావు నిధులతో సదాశివపేట పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన హైమాక్స్ లైట్లను శనివారం మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శివరాజ్ పాటిల్ లు కలిసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ పట్టణంలో గాంధీ చౌక్ వద్ద, శ్రీకృష్ణ నగర్ కాలనీ ఆరవ వార్డులో, కబరస్థాన్ ల లో ప్రజల సౌకర్యార్థం హైమాక్స్ లైట్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఐమాక్స్ లైట్ల ఏర్పాటుకు కృషి చేసిన సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కు ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ లు సాతాని శ్రీశైలం , ఇంద్రమోహన్ గౌడ్,ఆకుల శివ, ప్రకాష్,శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు మోబిన్, నాగుల విజయకుమార్, ఖాజా, బరాడి శివ,మంబిగారి ఆంజనేయులు , నాగరాజ్, నాసర్ తదితరులు పాల్గొన్నారు.



# సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

**సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి**

కొండాపూర్ మండలం, సంగారెడ్డి పట్టణం ,సంగారెడ్డి మండలానికి చెందిన సిఎన్ఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు ... కొండాపూర్ మండలం, సంగారెడ్డి పట్టణం,. సంగారెడ్డి మండలాలకు చెందిన 53 మంది లబ్ధిదారలకు విలువ రూ. 1768500 చెక్కుల పంపిణీ. ..%మీూా% గారి కృషితో %జవీ=ఖీ% చెక్కులు మంజూరు చేయించడంపై లబ్ధిదారులు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారికి ధన్యవాదాలు తెలిపారు...కార్యక్రమంలో నాయకులు కసాల బుచ్చిరెడ్డి, జైపాల్ రెడ్డి, విజేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు విఠల్, పాండు, చక్రపాణి, నర్సింలు, జీవ శ్రీనివాస్, గోవర్ధన్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, లబ్దిదారులు పాల్గొన్నారు.





# అంగన్వాడి కేంద్రంలో ఆటపాటలతో విద్య

**మెదక్ జిల్లా తెలుగు వెలుగు శివంపేట ప్రతినిధి**

శివంపేట మండల కేంద్రంలోని దొంతి గ్రామంలో అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు ఆటపాటలతో విద్యాబోధన సిడిపిఓ ఆదేశానుసారం కార్యక్రమాలు చేపడుతున్నామని అంగన్వాడి టీచర్లు అన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో గర్భిణీలు, బాలింతలు పిల్లలకు పౌష్టికాహారం, పాలు కోడిగుడ్లు ఇస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ చంద్ర గౌడ్, అంగన్వాడి టీచర్లు భాగ్యమ్మ భవాని, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# శ్రీ సత్య సాయి బాబా వారి 99వ జన్మదినోత్సవం

**తెలుగు వెలుగు ప్రతినిధి .రాయికల్ నవంబర్ .23.**

రాయికల్ శ్రీ సత్య సాయి భజన మండలి జన్మదిన వేడుకలు చాలా ఘనంగా జరిగాయి సుమారుగా 250 మంది కి పైగా భక్తులు పాల్గొన్నారు అన్న ప్రసాద వితరణ జరిగినది ఈ కార్యక్రమంలో కన్వీనర్ శ్రీ గాజంగి అశోక్ జి గారు శ్రీ బిరుదు రాజు సుభాష్ రాజు గారు మండలోజు రవి గారు జోగ గంగారాజ్యం గారు శ్రీరాముల సత్యనారాయణ లక్ష్మీనారాయణ హనుమాన్లు మామిడాల భీమయ్య మరియు మహిళా కన్వీనర్లు సేవాదళ్ సభ్యులు ఆడెపు గీత బిరుదు రాజు మమత శ్రీరాముల ప్రభావతి మామిడాల సువర్ణ తుంపేట జల ఇతర భక్తులు పాల్గొన్నారు





# ప్రజా పాలన కు ప్రజలకు దీవెన .

## ఆరు గ్యారెంటీ ల అమలు పై అద్భుత కళా ప్రదర్శన.

**సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి**



తెలంగాణలో ప్రజా పాలన ప్రారంభమై ఏడాది కావస్తుండడంతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ల ఆదేశాల మేరకు, సమాచార పౌర సంబంధాల శాఖ-జిల్లా పౌర సంబంధాల అధికారి పర్యవేక్షణలో జరుగుతున్న తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల కళాయాత్ర లో భాగంగా ' ప్రజా విజయోత్సవాలు" జిల్లాలోని పలు గ్రామాల్లో నిర్వహిస్తున్నారు. శుక్రవారం కంది మండలంలోని చెర్యాల, చిమ్నాపూర్ గ్రామాలతో పాటు కంది మండల కేంద్రంలో కళా యాత్ర విజయోత్సవ ప్రదర్శన పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణలో ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు తమ 'ఆట - పాట - మాట'ల ద్వారా ప్రజలకు వివరించారు. కళాకారుల పాటలు ప్రజల్ని ఎంతో ఆకట్టుకున్నాయి. సిఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టినటువంటి ఆరు గ్యారంటీల అమలు యొక్క అభివృద్ధి పథాన్ని వివరించడం జరిగింది. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్ సౌకర్యం, ఐదు వందలకే గ్యాస్ సిలిండర్, రైతులకు రుణమాఫీ, యువ వికాసం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచిత వైద్యం పది లక్షలకు పెంపు వంటి తదితర పథకాలకు సంబంధించి పాటలు ఆలపించారు. కళాయాత్రలో డి.ఎల్.పి.ఒ,వి.అనిత ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం అనతికాలంలోనే ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేసిందన్నారు. ఇంకా మిగిలిన పథకాల అమలు ఖచ్చితంగా చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక కళాకారుల పట్ల గౌరవంతో ఈ బాధ్యతను అప్పజెప్పిందన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల పై కళాకారుల ప్రదర్శన అద్భుతమని కొనియాడారు.ఈ కళాయాత్రలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఆయిదాల సునీల్, డి.రమేష్, ఎన్. దుర్గేష్, ఎస్.మల్లేష్, పి.సంధ్య, ఈ.వినేష్, బి.నవీన్, జి.శంకర్ పాల్గొని కళా ప్రదర్శన నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో సంగారెడ్డి మాజీ ఎంపిపి చేర్యాల ఆంజనేయులు, ప్రజాప్రతినిధులు ఆయా గ్రామ పంచాయతీల పంచాయతీ కార్యదర్శులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి.

**తెలుగు వెలుగు న్యూస్ పెద్ద శంకరంపేట్**

శంకరంపేట్ మండలం జుక్కల్ గ్రామానికి చెందిన అనుసూజ ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు సీఎంఆర్ఎఫ్ సహాయ నిధి ద్వారా మంజూరైన 33,000 రూపాయలు రామోజీపల్లి గ్రామానికి చెందిన చిరంజీవి కి 25,000 రూపాయల చెక్కులను లబ్ధిదారులకు నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి చేతుల మీదుగా చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, వైస్ ఎంపీపీ రమేష్ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సురేష్ గౌడ్,మాజీ మండల కో ఆప్షన్ యదులా మాజీ ఎంపీటీసీలు దత్తు యాకూబ్ మాజీ సర్పంచ్లు నరసింహులు సెట్ కిషన్ సెట్ నాయకులు వెంకట్ రెడ్డి విట్టల్ గౌడ్ మహమ్మద్ జహంగీర్ తదితరులు ఉన్నారు.



# కరీంనగర్:నకిలీ ధృవపత్రాలు సృష్టించి భూమిని ఆక్రమించిన నలుగురు పై కేసు నమోదు...!

## ముగ్గురు అరెస్ట్ పరారీలో ఒకరు...

**( తెలుగు వెలుగు కరీంనగర్ బ్యూరో నవంబర్ 23)**

కరీంనగర్ ఫతేపురకు చెందిన షేక్ అబూబకర్ 1992 సంవత్సరంలో రేకుర్తి శివారులోని సర్వే నంబర్ 79/2 లో గల 8.12 ఎకరాల భూమిని సాలెహ్ బి నుండి కొనుగోలు చేసానని, అట్టి భూమి ని 1996 లో వెంచర్ గా మార్చి పలువురికి విక్రయించానని బాధితుడు తెలిపాడు. అయితే అందులో గల ప్లాట్ నెంబర్ 311 గా గల 200 గజాల స్థలాన్ని 1996 లో గొర్ల లక్ష్మి కి , ఆమె ఆ స్థలాన్ని 2010 లో మేడి శెట్టి లచ్చయ్య కు , మేడిశెట్టి లచ్చయ్య అతని అవసరాల నిమిత్తం 2011 లో గుర్రం బాలనరేంధేర్ కు విక్రయించాడని బాధితుడు ఇచ్చిన ఫిర్యాదులో తెలిపాడు.ఇదిలా ఉండగా ఇట్టి ప్లాట్ నెంబర్ 311 పక్కనే గల 312, 313 ప్లాట్లు గా గల 400 గజాల స్థలం యజమాని అయిన షేక్ అబూబకర్ ఎవరికీ విక్రయించకుండా తన పేరునే వుంచుకున్నాడని తెలిపాడు. ఇట్టి 400 గజాల స్థలాన్ని కాజేయాలనే దురుద్దేశంతో తన స్థలానికి పక్క ప్లాట్ యజమాని గా వున్న గుర్రం బాలనరేందర్ (37) , గుర్రం రాజయ్య , ఉప్పు శ్రీనివాస్ , చీటీ ఉపేందర్ రావు లు పథకం ప్రకారం రేకుర్తి గ్రామ పంచాయతీ కార్యదర్శి సంతకం ఫోర్జరీ చేసి తప్పుడు ఇంటి నెంబర్ సృష్టించి దాని ద్వారా 2022 లో గంగాధర సబ్ రిజిస్టర్ కార్యాలయం నుండి గిఫ్ట్ డీడ్ ద్వారా రెజిస్ట్రేషన్ చేయించుకున్నారని , తర్వాత సప్లిమెంట్ డీడ్ ద్వారా 312, 313 ప్లాట్లను రిజిస్టర్ ఆఫీస్ నందు నమోదు చేపించి 312 ప్లాట్ ను చీటీ ఉపేందర్ రావు పేరున , 313 ప్లాట్ ను ఉప్పు శ్రీనివాస్ పేరున మోసపూరితంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని అట్టి భూమి కొరకు వస్తే చంపేస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారని అసలు యజమాని అయిన షేక్ అబూబకర్ కరీంనగర్ టూ టౌన్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు విచారణలో బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్న విషయాలు నిజమేనని తేలినందున నలుగురు నిందితులపై కరీంనగర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ నందు 420, 467, 468, 471, 120-%దీ%, 506 రెడ్ విత్ 34 ఐపీసీ సెక్షన్ల కింద కేసు నమోదు చేసారు.

**నిందితుల వివరాలు:**

1. కరీంనగర్ విద్యానగర్ , వెంకటేశ్వర కాలనీ రోడ్ నెంబర్ 2 కి చెందిన (%ూా%1) గుర్రం బాలనరేందర్ (37),2. కరీంనగర్ విద్యానగర్ కి చెందిన (%ూా%3) ఉప్పు శ్రీనివాస్ (47)3. కరీంనగర్ మెహర్ నగర్ కి చెందిన (%ూా%4) చీటీ ఉపేందర్ రావు (38) లు అరెస్ట్ కాబడి రిమాండ్ కాగా 4. (%ూా%2) గుర్రం రాజయ్య పరారీలో వున్నాడు.



# తెలంగాణలో ప్రజా తిరుగుబాటు రాబోతోంది

## మహారాష్ట్రలో పట్టిన గతే తెలంగాణలో కాంగ్రెస్ కు పట్టబోతోంది

**కాంగ్రెస్ సర్కార్ పై బీజేపీ యుద్ధం ప్రకటించబోతోంది**

**కాంగ్రెస్ ఐరన్ లెగ్ పార్టీ.... ఆ పార్టీ జతకడితే మునుగుడు ఖాయం**

**మహారాష్ట్రలో కాంగ్రెస్ అబద్దాలను జనం ఛీకొట్టారు**

**మోదీ అభివృద్ధి మంత్రం పనిచేసింది**

**గతం కంటే ఎక్కువ మెజారిటీతో ఆశీర్వదించారు**

**సీఎం రేవంత్ ప్రచారం చేసిన స్థానాల్లో కాంగ్రెస్ ఓటమి**

**కులగణన పెద్ద బోగస్...**

**పెన్సిల్ ఫారాలు నింపి...పెన్నుతో సంతకం తీసుకోవడమేంది?**

**కాంగ్రెస్ కు నచ్చినట్లుగా రాసుకోవడానికే పెన్సిల్ ను ఉపయోగిస్తున్నారా?**

**కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు**

( తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 23 )

కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో ప్రజా తిరుగుబాటు రాబోతోందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై బీజేపీ యుద్ధం ప్రకటించబోతోందన్నారు. మహారాష్ట్రలో ఎన్ని అబద్దాలు ప్రచారం చేసినా కాంగ్రెస్ కూటమిని నమ్మలేదన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అభివృద్ధి మంత్రమే పనిచేసిందని, గతంలో కంటే ఎక్కువ మెజారిటీ సీట్లు బీజేపీ కూటమికి కట్టబెట్టడమే ఇందుకు నిదర్శనమ్నారు. కాంగ్రెస్ ఐరన్ లెగ్ పార్టీ అని, ఆ పార్టీతో జతకట్టిన పార్టీలన్నీ మునిగిపోతున్నాయన్నారు. కాంగ్రెస్ కూటమి ముక్కలు కావడం ఖాయమన్నారు. తెలంగాణలోనూ కాంగ్రెస్ పార్టీలో లుకలుకలు మొదలుకాబోతున్నాయని జోస్యం చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టే అవకాశం, అవసరం బీజేపీకి లేదని చెప్పిన బండి సంజయ్.... కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆ పార్టీ ఎమ్మెల్యేలు కూల్చుకుంటారని చెప్పారు. మహారాష్ట్ర ఎన్నికల ఫలితాల నేపథ్యంలో కరీంనగర్ లోని మహాశక్తి ఆలయ ఆవరణలో బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ హాట్ కామెంట్స్ చేశారు...

ఏమన్నారంటే...మహారాష్ట్ర ఎన్నికల్లో బీజేపీ కూటమి విజయ దుందుబి మోగించింది. తెలంగాణలోని సర్వే సంస్థ "పీపుల్స్ పల్స్" చెప్పినట్లుగా ఎన్డీఏ కూటమికి అద్బుతమైన మెజారిటీ లభించింది. మ్యాజిక్ ఫిగర్ దాటి 220పైగా సీట్లలో ఎన్డీఏ కూటమి విజయం సాధించబోతోంది. బీజేపీ గతంలో 105 స్థానాలు గెలిస్తే...ఈసారి 120 దాటబోతున్నయ్. కాంగ్రెస్ పార్టీకి గతం కంటే తక్కువ సీట్లు వచ్చినయ్. కాంగ్రెస్ కూటమి అడ్రస్ గల్లంతైంది. ఎన్ని అబద్దపు ప్రచారాలు చేసినా జనం నమ్మలేదు. నరేంద్రమోదీ అభివృద్ధి మంత్రం పనిచేసింది. ఒకసారి అధికారంలోకి వచ్చాక రెండోసారి మళ్లీ రావాలంటే మెజారిటీ తగ్గడం చూశాం. కానీ మహారాష్ట్రలో గతంకంటే ఎక్కువ మెజారిటీ సీట్లు ఎన్డీఏ కూటమికి వచ్చాయి. కాంగ్రెస్ పార్టీ ఓట్లను చీల్చేందుకు ఎన్ని కుట్రలు చేసినా జనం నమ్మలేదు. మహారాష్ట్ర ప్రజలు ఐక్యత ప్రదర్శించారు. హిందుత్వవైపు నిలబడ్డారు. తెలంగాణ నుండి కాంగ్రెస్ పార్టీ డబ్బు సంచులు తీసుకెళ్లి మహారాష్ట్ర ఎన్నికల్లో ఖర్చు చేశారు. అబద్దాలు, డబ్బుతో గెలవాలని చూశారు. కానీ అవేమీ పని చేయలేదు. ఒక్క మాటలో చెప్పాలంటే ఇచ్చిన హామీలను అమలు చేయకుండా తెలంగాణ, కర్నాటక ప్రభుత్వాల వైఫల్యాలే మహారాష్ట్రలో కాంగ్రెస్ కూటమి ఓటమికి ప్రధాన కారణం. ఆయా రాష్ట్రాల్లో ఒక్క హామీని అమలు చేయకుండానే....అన్నీ చేసినట్లుగా కోట్లాది రూపాయల యాడ్స్ ఇచ్చి అబద్దపు ప్రచారం చేయాలని చూసినా జనం నమ్మలేదు. తెలంగాణ కాంగ్రెస్



నేతలు మహారాష్ట్రలో తిష్టవేసి పోలింగ్ బూత్ ల వారీగా ప్రచారం చేసినా పట్టించుకోలేదు. వాస్తవాలు గ్రహించి కాంగ్రెస్ కూటమిని చావు దెబ్బ కొట్టారు. మహారాష్ట్ర ప్రజలకు హ్యాట్సాఫ్..సీఎం రేవంత్ ప్రచారం చేసిన స్థానాల్లో కాంగ్రెస్ ఓడిపోయింది.కాంగ్రెస్ ఐరన్ లెగ్ పార్టీ. ఆ పార్టీతో జతకట్టిన పార్టీలన్నీ నిండా మునిగిపోతున్నయ్. కాంగ్రెస్ కూటమి చీలడం ఖాయం. కూలిపోవడం తథ్యం. ఎందుకంటే ఐరన్ లెగ్ పార్టీతో ఎవరూ ఉండే అవకాశం లేదు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా మహారాష్ట్రలో పట్టిన గతే పడుతుంది. ఎందుకంటే ఒక్క హామీలను అమలు చేయలేదు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలను ఎప్పుడు అమలు చేస్తారో ప్రజలకు సమాధానం చెప్పాలే. మహిళలకు తులం బంగారం, స్కూటీ, నెలనెలా రూ.2500 లు ఎప్పుడు ఇస్తారో సమాధానం చెప్పాలి. రైతులకు ఇచ్చిన హామీలను ఎప్పుడు అమలు చేస్తారో చెప్పాలే. లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తిరుగుబాటు చేయడం తథ్యం. ఓటు అనే ఆయుధంతో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పడం ఖాయం..తెలంగాణ ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయడానికి పైసల్లేవని చెబుతున్న కాంగ్రెస్ పార్టీ ఇక్కడ సొమ్మును తీసుకుపోయి మహారాష్ట్రలో ఖర్చు చేసింది..కాంగ్రెస్ ప్రభుత్వంపై యుద్ధం ప్రకటించబోతున్నాం. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజా తిరుగుబాటు రాబోతోంది.హామీలను ఎందుకు అమలు చేయడం లేదని ప్రజలు ఇప్పటికే ఎమ్మెల్యేలను నిలదీస్తున్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రస్తుతం గ్రామాల్లో తిరగలేని పరిస్థితి ఏర్పడింది. ఒక్క పని కావడం లేదని ఎమ్మెల్యేలు కూడా అసంత్రుప్తితో ఉన్నారు. అందుకే ఆ పార్టీలో లుకలుకలు రాబోతున్నాయ్. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మేం కూల్చబోం. మాకు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఆ అవకాశం కూడా ఇవ్వరు. ఆ అవసరం కూడా మాకు లేదు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలే వాళ్ల ప్రభుత్వాన్ని కూల్చేస్తారు.కులగణన పెద్ద బోగస్. కులగణన ఫారంలపై పెన్సిల్ తో రాస్తున్నారు. పెన్నుతో సంతకం తీసుకుంటున్నారు. ఎందుకంటే పెన్సల్ తో రాస్తే... తరువాత కాంగ్రెస్ పార్టీ తనకు అనుగుణంగా మార్పు చేసుకోవాలనుకుంటోంది.అందుకే ప్రజలు సహకరించడం లేదు. చాలాచోట్ల నిలదీస్తున్నారు.నేనడుగుతున్న కేసీఆర్ సర్కార్ సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించింది కదా. ఆ రిపోర్ట్ బయటపెట్టాలి. ఆ రిపోర్ట్ లేకపోతే.. దానికైన సొమ్మంతా కేసీఆర్ నుండి రికవరీ చేయాలి. ఈవీఎంలపై ఆరోపణలు చేయడం సిగ్గు చేటు. ఈవీఎంలు మా చేతుల్లో ఉంటే జార్ఖండ్ లో బీజేపీ గెలిచేది కదా... గతంలో తెలంగాణ, కర్నాటక, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఎట్లా గెలిచింది? ఇలాంటి ఆరోపణలను జనం నమ్మరు. వాటిని పట్టించుకోవాల్సిన అవసరం కూడా లేదు.

# సెయింట్ ఉన్నత పాఠశాలలో జిల్లాస్థాయి వైద్య వైజ్ఞానిక ప్రదర్శన

సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి

శనివారం తేదీ 23.11. 24 నాడు స్థానిక సెయింట్ ఆంటోనీ ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన 2024 ముగింపు ఉత్సవాలు అట్టహాసంగా జరిగాయి. ముగింపు కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీ శ్రీ చంద్రశేఖర్ ఐఏఎస్ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు మరియు సంగారెడ్డి జిల్లా నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ చింతా ప్రభాకర్ గారు విశిష్ట అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమం లో జిల్లా విద్యాశాఖ అధికారి నివేదిక సమర్పించారు ఈ సంవత్సరం మొత్తంగా 801 ప్రదర్శనలు ప్రదర్శించారని ప్రదర్శనలు తిలకించడానికి మొత్తంగా 3998 మంది విద్యార్థులు 460 మంది ఉపాధ్యాయులు వచ్చారని తెలియజేశారు.ముఖ్యఅతిథి జిల్లా అదనపు కలెక్టరేట్ శ్రీ చంద్రశేఖర్ %ఞూూ% గారు మాట్లాడుతూ మనము ఉన్నతమైన కలలు కనాలని వాటిని నిజమయ్యే వరకు విశ్రామించవద్దని తెలియచేసారు. విశిష్ట అతిథిగా హాజరైన స్థానిక సంగారెడ్డి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ చింతా ప్రభాకర్ గారు మాట్లాడుతూ ఈ రోజుల్లో అద్భుతమైన మేధస్సుతో ఆవిష్కరణలు చేస్తున్నటువంటి శాస్త్రవేత్తలను కొనియాడారు ఆ తర్వాత గౌరవ అతిథుల చేతుల మీదుగా జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనలో విజేతలు గా నిలిచిన ఉన్నత పాఠశాలలకు సంబంధించి ఏడు మందికి ప్రథమ మరియు ఏడు మందికి ద్వితీయ బహుమతులు ఇవ్వబడ్డాయి ప్రాథమికోన్నత స్థాయిలో 7 మందికి ప్రథమ 7 మందికి ద్వితీయ బహుమతులు అందజేయబడ్డాయి అదే విధంగా ఉపాధ్యాయ విభాగంలో ఇద్దరికి బహుమతి ప్రధానం చేయబడింది అదేవిధంగా ఈ మూడు రోజుల కార్యక్రమానికి 11 కమిటీలలో పనిచేసిన కన్వీనర్లు ద్రవ కన్వీనర్లు మరియు కమిటీ సభ్యులకు %చీజజ% విద్యార్థులకు జ్ఞాపికలతో సన్మానించడం జరిగింది









# ఉమ్మడి జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం

తెలుగు వెలుగు ప్రతినిధి రాయికల్ రూరల్ నవంబర్ 23

రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉమ్మడి జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ను శనివారం రోజు సుతారి తిరుపతిరెడ్డి నిర్వహించారు. ఈ పోటీలకు 27 జట్లు తలపడ్డాయి.ఈ పోటీలను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగ శ్రావణి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ బోగ శ్రావణి మాట్లాడుతూ.. యువత క్రీడలు ఆడడం వల్ల శారీరకంగా దృఢంగా ఉంటారని, ఆటలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, క్రీడలు ఆడటం వల్ల స్నేహభావాన్ని పెంపొందిస్తుందని అన్నారు. వాలీబాల్ ఆర్గనైజర్ తిరుపతి రెడ్డి మాట్లాడుతూ...యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా ఆటలు ఆడటం వల్ల భవిష్యత్తులో అనేక ఉపయోగాలు ఉండే అవకాశం ఉంటుందని,అలాగే స్నేహ భావాన్ని కూడా పెంపొందించుకునే అవకాశం ఉంటుందని,క్రీడలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అత్తినేని గంగారెడ్డి, మాజీ ఎంపీటీసీ మోర విజయలక్ష్మి వెంకటేష్,ఫాక్స్ చైర్మన్ రాజలింగం,మండల కోఆప్షన్ మెంబర్ ఎంఎం ముఖిద్,జగిత్యాల జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు సంజీవరెడ్డి, ఉమ్మడి వాలిబాల్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ వేల్పుల ప్రవీణ్,జాన గోపి,అంగడి పరమేశ్వర్,రాజగోపాల్, మాల్యాపు మురళి,పచ్చడాల శివ ,వేముల సతీష్,బర్ల లవన్, మోహిద్, సింగిడి సురేష్ లోకిని రాజేందర్, బత్తుల దేవి,బోగ నరసయ్య,ఇంగ్లీష్ రమేష్ అల్లీపూర్ ఉన్నత పాఠశాల పిడి కృష్ణ ప్రసాద్,పిడీలు లక్ష్మి రాం నాయక్,విశ్వ ప్రసాద్,లక్ష్మణ్, ప్రతాప్, శ్యాంసుందర్, అరుణ్, అజయ్,రాము,అనుప్ రెడ్డి, క్రీడాకారులు,గ్రామస్తులు, యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# వన దుర్గ భవాని సన్నిధి లో ఘనంగా ఆకాశ దిపోత్సవం

పాపన్నపేట/మెదక్, నవంబర్ 23:(తెలుగు వెలుగు ప్రతినిధి),

ఏడుపాయల వన దుర్గ భవాని దేవస్థానం నందు శనివారం కార్తీక మాసం పురస్కరించుకొని ప్రదోషకాలం పూజ అనంతరం మరియు దీపారాధన మరియు ఆకాశ దీపోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పార్థవశర్మ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# మహారాష్ట్ర బీజేపీ ఘన విజయం: జమ్మికుంట పట్టణ శాఖ బీజేపీ సంబరాలు..

## బాణసంచా పేల్చి స్వీట్లు పంపిణీ..

(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 23)

మహారాష్ట్ర ఎన్నికల ఫలితాల్లో బీజేపీ/ ఎన్డీఏ ఘన విజయం సాధించిన సందర్భంగా బీజేపీ పట్టణ శాఖ అధ్యక్షులు జీడి మల్లేష్ మాట్లాడుతూ..ఇంతటి ఘనవిజయాన్ని ఇచ్చిన మహారాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ మన తెలంగాణా ముఖ్యమంత్రి సిఎం రేవంత్ రెడ్డి తిరిగి ప్రచారం చేసిన అన్ని నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ ఓటమి పాలయ్యారు, కాంగ్రెస్ 420 హామీలు ఎవరు నమ్మలేదు కాంగ్రెస్ కు బుద్ధి చెప్పి బీజేపీ /ఎన్డీఏ కి పట్టం కట్టారు రానున్న రోజుల్లో తెలంగాణలో బారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఇప్పటికే కాంగ్రెస్ పార్టీనీ నమ్మే స్థితిలో తెలంగాణ ప్రజలు లేరని వారు అన్నారు.కార్యక్రమంలో జీడి మల్లేష్ ,కోరే రవీందర్ ,పల్లపు రవి ,కైలాష్ కోటి గణేష్, కొలకాని రాజు, మోతే స్వామి, ఇటికాల స్వరూప ,తూడి రవిచంద్ర రెడ్డి, మోడెం రాజు, రావుల శ్రీనివాస్ ,గిరవేణి విజేందర్, బూరుగుపల్లి రామ్, రాచపల్లి ప్రశాంత్ ,గర్రెపల్లి నిరుపా రాణి, శివర్తి అఖిల్ ,పొన్నగంటి రవికుమార్ ,పుల్లూరి ప్రశాంత్, ఉడుగుల మహేందర్, అప్పల రవీందర్ ,వేముల జగన్, శ్రీవర్తి ప్రవీణ్ ,కేశ స్వరూప ,ముకుంద సుధాకర్ ,విజిగిరి రవీందర్, కొండపర్తి ప్రవీణ్ ,కన్నెబోయిన బద్రి, మంతిని అశోక్ ,మాదాడి సమిరెడ్డి, ఆవంచ వెంకటేష్ , యాంసాని సమ్మయ్య, వీణవంక శివ, బొజ్జ శరత్ ,రాంపల్లి రజిత, పుట్ట తిరుమల, చింతల శోభ, పుట్ట రాణి, నేదురి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు..



# కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు గడప గడపకు చేరేలా విస్తృత కార్యక్రమాలు చేపట్టాలి:

## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం..

తెలుగు వెలుగు ప్రతినిధి

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా ఈ సంవత్సర కాలంలో చేపట్టిన విప్లవాత్మక పథకాల అమలు,కార్యక్రమాలను రాష్ట్రంలోని ప్రతి గడప గడపకు చెరవేసేలా విస్తృత స్థాయిలో కార్యక్రమాలను చేపట్టాలని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని హెచ్.ఏ.ఎల్ కాలనీలోని సిటీ ప్యాలెస్ లో శనివారం ప్రజపాలన విజయోత్సవ సమావేశంలో కూన శ్రీశైలం గౌడ్ పాల్గొని మాట్లాడారు.ప్రజా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల లబ్ధిదారులతో కలిసి పెద్ద ఎత్తున సంబురాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి,నియోజకవర్గ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి,పిసిసి ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి,కంటెస్టడ్ కార్పోరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్,రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మి, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ బొంగునూరు ప్రభాకర్ రెడ్డి,ఐ.ఎన్.టి.యు.సి రాష్ట్ర అధ్యక్షులు గుంజ శ్రీనివాస్,జిల్లా ఉపాధ్యక్షులు డి.శ్రావణ్ కుమార్,జి.ఐలయ్య గౌడ్,సిహెచ్ బుచ్చిరెడ్డి,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ టి.లక్ష్మారెడ్డి,మాజీ కార్పొరేటర్ బొడ్డు వెంకటేశ్వరరావు,మాజి కార్పొరేటర్ పాలకృష్ణ,ఎక్స్ కౌన్సిలర్ బొబ్బా రంగారావు,మోతే శ్రీనివాస్ యాదవ్,జయరాం,ఓరుగంటి కృష్ణ గౌడ్,సయ్యద్ రషీద్, జేమ్స్, సతీష్, మధు, విజయ గుప్తా, తోఫిక్, జహంగీర్, డాన్ శీను,గంగారం, కె.శంకర్,బలరాం, గుబ్బల రమణ, శ్రీనివాస్, రంగనాథ్,డివిజన్ అధ్యక్షులు నాయక్, పండరి, శ్రీధర్ రెడ్డి, రాధాకృష్ణ, శివకుమార్, గణేష్ ,కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు..



# తోటివారిపట్ల ప్రేమాభిమానం కలిగి అందరికి సేవ చేయండి...

## బి.ఆర్.ఎస్ నేత ఎర్రబెల్లి సతీష్ రావు

తెలుగు వెలుగు ప్రతినిధి

సమాజ హితం కోసం ప్రతి ఒక్కరూ తోటి వారిని ప్రేమించాలని అందరికీ సేవ చేసే గుణం రావాలని శే లింగంపల్లి నియోజకవర్గానికి చెందిన బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు పేర్కొన్నారు. శనివారం సాయంత్రం భాగ్యనగర్ కాలనీలోని ఏఎస్ రాజు కమ్యూనిటీ హాల్లో భగవాన్ శ్రీ పుట్టపర్తి సాయిబాబా 99వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సతీష్ రావు మాట్లాడుతూ సమాజ హితం కోసం ప్రతి ఒక్కరూ సేవా దృక్పథంతో ముందుకు సాగాలన్నారు. ప్రధానంగా స్వచ్ఛంద సేవ సంస్థలతోపాటు సమాజ సేవ చేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు వస్తే సమాజం పురోగతి సాధిస్తుందన్నారు. పేద బడుగు బలహీనవర్గాల పట్ల దయతో పాటు తోటి వారిపై ప్రేమ సేవాగుణం చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ రాజు నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు భాగ్యనగర్ సమితి నాయకులు వై వాసుదేవారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



